శ్రీ

ధార్మికోల్లాసిని

నిర్వచనకావ్యము.

ఇది,

నాదెళ్ళ పురుషోత్తమకవి

ప్రణీతము.

చెల్లా లక్ష్మీనృసింహశాస్త్రిగారి

ఆర్యానందముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

మఛిలీపట్టణము.

1917

వెల - అర్థరూపాయ.

పీ ఠి క.

బృందావనపురవాసియయిన తమ్మన పిచ్చయ్యయను ధార్మికవైశ్యవర్యుఁడు తన యిండ్లును నగలును రొక్కమును సుమారుగ అరువదివేల రూపాయల యాస్తిని బహువిధధర్మములకు వినియోగపడు నట్లేర్పాటుచేసి యాచంద్రార్కఖ్యాతిని వహించినాఁడు. ఇందుందు దినిగల విల్లంతయు ముందుగఁ జదువువారికి విషయము విశదపడును. విల్లులోని యెగ్జిక్యూటర్సులో లక్ష్మీకాంతయ్యగారిపుడులేరు. అభర్త్రీకిగా నేనున్నందున నాకందు సంబంధము కలిగినది. తక్కిన వివరమంతయును గ్రంథమున విశదీకరింపఁబడియున్నది. అల్లి విల్లులోని తక్కిన యెగ్జిక్యూటర్లు వచ్చి ముందుగ ననుగలసికొన్ననాఁడు విషయము చెప్పుటయేకాక పిచ్చయ్య విల్కాపియొకటి నాకిచ్చి యున్నందున నారాత్రియే నేనదిసాకల్యముగాఁ జదివితిని. దానినిదగిన పీఠికతోఁ బ్రకటింపఁజేయుదమనియు నదిలోకోపకారకమును బహుసుజన తారకమును గాఁ గలదనియు నాకుందలంపు పొడమెను. ధర్మకార్యముల వివరములనారసినకొలఁదినవి సప్తసంతానము లందెన్నికఁగన్నవగుటచేనట్టి వానిలో మిగులఁబ్రశస్తమయి ఖిలముగానిదగు కృతియొకటి పిచ్చయ్యపేరనుండుట యుక్తమనిపించె. నేనె కవినైనను గ్రంథములనేకములు వ్రాసియున్నను ఆయన్నియు నీశ్వరార్పణ మొనర్చితినేకాని నరకృతులిచ్చి ధనమార్జించు నలవాటువఁ బడ్డవాఁడఁగానుగాన ఆపనియింకొక్క యర్హకవీశ్వరునిచేఁ జేయించి ఫండులోనుండియే మైన సత్కరింపఁ జేయింతమాయని కొంటిని గాని అట్టిగ్రంథాలు కాఁగానె బాగుగాఁబొగడుచు వ్రాయనగు లెక్కనుబడి బృందావనపుర సౌధములందు బృందారక పురంధ్రులు విహరింతురనియుఁ దత్పురక్షత్రియోత్తములు పరశురామునికి గండగత్తెర వేయుదురనియుఁ గథారంభముచేసి పిచ్చయ్య ఇంద్రునీడ్చిచంద్రుఁజెంపఁగొట్టి సూర్యుంజొక్కించి మన్మథున్మంటఁ గలిపెననుచుఁ గథానాయకాభివర్ణనముం జేయనెంతురేకాని కాలానుగుణమగు రుచికిఁ దగునట్లు వ్రాయలేమెయనియు నింతకు నేదేనొక కథను పిచ్చయ్యకు వినిపించుచు దీవించునట్లువ్రాసి యదియె కృతిలక్షణము పొమ్మందురేమొ యనియుం నేమియుం దోఁపక చాలకాలమూరకుంటిని. ఇట్లుండనాకును తమ్మన రామకృష్ణయ్యగారికిని గలిసిన స్నేహానుబంధము విషయమంతయు నిట్లుమార్చినదయినది. ఇదియు ముఖ్యకారణముగా నేనె యీపనినిట్లు పూనుకొన్నాఁడను. నా యట్టివాఁడను వ్రాసిన జగుటచే

నిందు స్తోత్ర పాఠములు కాన్పించుటకు వీలునులేదు. ఉండునని యనను రాదు. ఇంక నిందుండునది యంతయుం గేవల యథార్థమె. ఇందెటనేని గుణాభివర్ణనముండు ప్పట్టే దేనిఁగాంచినేఁ బొగడితినని పొరపడక అదట్లుండక తప్పదనికనఁబఱచిన ప్రబలశాస్త్రనిదర్శనమును దెలిసినిజమెఱిఁగి పొగడ్త కాదనియు యథార్థమేయనియు బాగుగా గమనింతురుగాక. ఒక్కొక్కెడ దోషాభివర్ణనముం జేసియున్నది కన్నపుడైనని దంతయు యాథార్థబోధకెయనితోఁ పనివాఱందురా? ఈకావ్యము నైసర్గికసల్లక్షణ విరాజమానయగు కన్యకవలె శోభిల్లుచున్నదనవలె. పెట్టుకొన్న నగలట్టిలేవు. ఇప్పుడవి యెవరికిని గిట్టవుగదా! ఈపిచ్చయ చారిత్రము పురందరదాసాటుల సత్కథలవలె నొకహారికథగా సయితము వాడఁబడవచ్చునని నానమ్మకము. ఇదియిప్పటికిట్టు ప్రత్యేకకథగా వ్రాయుటయె తగునని వ్రాసితి. మూడాశ్వాసములుగాఁ జేయఁబడవలసినంత పెద్దపుస్తకమయినను నేనెవరిమెప్పునకోపాటుపడువాఁడంగాను గాన డాబులు చూపనొల్లక దీనినిస్లేకాశ్వాస గ్రంథముగ నెయుంచినాఁడను. సరసులారా! సారముంగనిపట్టుఁడు. ధార్మికులారా! మర్మమారయుఁడు. ఈగ్రంథము నొక్కొక్కెడ బీదలకు విక్రయించినను ధనికలకు మాత్రము తగువీలువెంబడి నుచితముగానే యందఁజేయుదమని గట్టిపట్టుదలయున్నది ఇట్టి పూన్కికిఁగలగుట్టు ఆలోచించువారికి రట్టేయగును. నాయూశకు భగవత్సహాయముండెడుఁ గావుత.

15 - 7 - 17
జగన్నాథపురము.

నాదెళ్ల పురుషోత్తముఁడు,
గ్రంథకర్త.



తమ్మన పిచ్చయ్యబ్రదర్ రామకృష్ణయ్య.

శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః.

ధార్మికోల్లాసిని.

కం. శ్రీమహితధర్మనిరతా, సామప్రియసామజారి సాదరభావా
కామహరాకలుషాపహా, నామానగరేశ దక్షిణామూర్తిశివా. 1

మత్తకోకిల.

శ్రీనరాంబుజ సంభవామర శేఖరాది సమర్చితా
పావనామల సత్కథారిపు భంజనాముని సేవితా
తావకీన సుధామృదూక్తులె ధర్మశాస్త్రములాప్తులం
గానఁగాభువిలో నెసంగిన కన్యకా పరమేశ్వరీ. 2

తే-గీ. జగములకుఁ దల్లిదండ్రులు సకలమౌని
హృదయ వాసులు నిగమాంత విదిత యశులు
తీరుతీరైన పేరులఁ దేజరిల్ల
నేర్పడిన పార్వతీ పరమేశులార. 3

సీ. రహిమీఱు మీరు పురాణదంపతులరు
మీపాదభక్తిలో నేపుఁగన్న
వరకవి నావెల్ల పురుషోత్తముఁడ నేను
తెలుఁగునహిందీని నలుబదొకటి
నాటకాలుపదేను నవ్యప్రబంధము
లభివర్ణనాళి పదాఱు మఱియు
బాలురు నదినికో హేలగు బహువిధ
కావ్యములున్నాను నిఘంటువులును
తే-గీ, బుధవిధేయుని సంచికల్పది పదులును,
మొదలుగాఁగల విరచించి మున్నె మీకు
సర్పణముచేసితి నిదిమీ యాప్తచరిత,
మిపుడు వినుపించె దనవధరింపుఁడీరు. 4

శా. హిందూదేశము సర్వసంపదలు హాయింబొందు చుండంగనా
చందం బేర్పడి వన్నె కెక్కె భువిలో సాదృశ్య మేలేనిదై
యందంబై తగు దక్షిణార్థమున నాంధ్రావనీ మండలం
బందున్వాసిగలట్టిదాటజను లెంతో స్వర్గతుల్యంబుగన్. 5

సీ. విష్ణురూపిణియగు కృష్ణామహానది
విపులపుణ్యదయయి వెలయునెచట
గౌతమర్షీంద్రుఁడు గంగఁదేనెచ్చోట
సప్తగోదావరీ శాఖలమరు
అటుపినాకినులునింకిటువంశధారాదు
లెచ్చటఁ బ్రవహించు నెచ్చుగాను
త్రినగత్రిలింగంబు లనువుగా నెచటికి
ముక్కోణ ములహద్దు లెక్కనమరు

తే.గీ. మున్నువీరలు వెలసినమున్నతిఁగని,
యున్న పెనుగొండ పురమేడ వన్నెగఁ దగు
నదియె యీయాంధ్రదేశమిం దనుపమాన,
తీర్థములు క్షేత్రములు నెన్నొ తేజరిల్లు. 6

సీ, రాజరాజ నరేంద్ర భూజాని ముఖ్యులు
నలకవిత్రయమేడ నవతరించె
ఆకృష్ణదేవరాయాదిసత్ప్రభువులు
నష్టదిగ్గజము లెందవతరించె
అనువేమరెడ్డి ముఖ్యావనీనాయకు
లల్లశ్రీనాథుఁ డెందవతరించె
పటుప్రసిద్ధులయిన భాస్కరు లొప్పెతన్న
యాభీమకవియు నెందవతరించె

తే.గీ. విశ్రుతజ్ఞాని ఘనమాని వేమయోగి,
వేంకటాద్రి యప్పారావు నంకినీఁడు
మున్ను గాఁగల దాతలుత్పన్న మయిన,
మహితభాగంబు మనయాంధ్రమండలంబు. 7

తే.గీ. కావ్యపంచకమునకు వ్యాఖ్యానకర్త,
యైనకోలచిన పెద్దిభట్లాసు సర్ల
బ్రహ్మయార్యుండు బులుసు పాపయ్య శాస్త్రి,
రాణనొప్పారి రీయాంధ్ర రాష్ట్రమందె. 8

ఆ. రామదాసనామ రాజితగోపాఖ్య, ఘనుఁడునిష్ఠల ప్రకాశయోగి
త్యాగరాజముఖ్యులైనభక్తాగ్రణు, ల్రహిమెలంగిరాంధ్ర రాజ్యమున నె.

సీ. ఘనవిశేషామర కావ్యనిర్మాతయై
నట్టిమామిడి వేంకటార్య కవియు
క్షమిధనపాల రాజన్నయుం గొడిసెల
రామన్న ముఖభక్త రాజిమఱియు
జచ్చురామేశము పైడాకుఁగోత్పన్న
వేంకనాదులు దాతృ వితతియింక
రాజకీయోద్యోగి ప్రాజ్ఞుండు నుసమర్థి
రంగయ్యశ్రేష్ఠి పురందరుండు

తే.గీ. మఱియుబహువిధ దేవతా మందిరములు,
బ్రాహ్మణాగార ములుధర్మ భవనములును
గొప్ప చెరువులు బావులు నొప్పఁజేసి,
మెప్పుఁగనునట్టి ధర్మాత్ము లెప్పుడుండ్రు. 10

కం. మునులైనబుధులుధార్మిక, జనులైనమహాత్ములార్యసంతతిలోఁబా
వనులైనప్రాజ్ఞులెన్నఁగ, ఘనులైనరసజ్ఞులిందె కలిగిరికాదే. 11

ఉ. పావనవాహినుల్మిగుల భవ్యములైతగు క్షేత్రతీర్థము
ల్పావిరిగాఁగలట్టిది దివంబునుమించిన మించునన్న బ
ల్రీవినిగాంచినట్టిదిక డిందివిశాలము కల్గినట్టిదీ
తావు తెలుంగు భూమియిట ధన్యులుమాన్యుల గణ్యులొప్ప రే. 12

సీ. వేదాంతులాయిందు వేలకొలందులు
శాస్త్రజ్ఞులు సహస్ర శతపరిమితి
ఘనపాఠులెన్న లక్షలుజటావల్లభు
లక్షలైవేదవిదులు కోట్లకొలఁది

కవిశిఖామణులును గాయకవర్యులు
దైవజ్ఞవరులు వందలుగఁగలరు
చేతిపనుల యందు ఖ్యాతిని గన్నారు
ఘనవైద్యులున్నారు గాదె వేలు

తే.గీ. రాజకీయభాష రాణనందినవారు,
న్యాయవాదిముఖ్య నామవరులు
ఎన్నికైన యెన్నొ విన్నాణముల నేర్పుఁ,
గన్నవారు కోటులున్నవారు. 13

చ. వరగుణులిట్లసంఖ్యలుగ వర్ణితులైమును పుట్టుచుండి భూ
వరులదయా విశేషమున వాసియుఁగాంచి రటంచుఁ జెప్పెడి
న్విరివిగనున్న మాన్యములు వృత్తులు కండ్రిక లగ్రహారముల్
స్థిరముగనున్నదీ తెలుఁగుదేశపుఁబొందిక యెల్లకాలమున్. 14

తే.గీ. కాలమునుబట్టి సంఘసంస్కర్తలమని,
వెడలికొందఱు పనిచేసి విసిగిరోసి
తొంటిదగుతమ మతమునె యంటియుండ్రు,
తేమగలనేల నిప్పట్లు తెప్పరిల్లు? 15

కం. భరియింతురుగురువరులను, జరియింతురు వేదవిహిత సద్ధర్మములఁ
ధరియింతురు బిరుదములను, మెఱయింతురు నైజకీర్తిమేదిని నాంధ్రుల్.

తే.గీ. ఇట్టియాంధ్రాళి మొలఁగెడి పట్టులందుఁ,
బట్టుగలతావు లొకకొన్ని పరగుచుండు
నందుఁగృష్ణామహానది యబ్ధిఁజేరఁ,
జేరునైన కొలందిని శ్రేష్ఠమగును. 17

మ. అల దేశంబునకీడు గాఁగలది బ్రహ్మాండంబులం దెచ్చటం
గలదంచున్వచియింపరాదు తెలియంగైలాస వైకుంఠము
ల్తుల లేకావని వానిపీడియటకుం దోతెంచి రీశాచ్యుతు
ల్వలుకం జూచిన నల్లరెండొకటి గాఁ బైపెచ్చు దద్దయ్యెడిన్. 18

తే. ఉభయరామేశ్వర క్షేత్రముండు నొకటఁ,
గాకుళాధీశు వాసంబుఁ గలదిఁకొంట
నవ్వికృష్ణానదీ తీర మందెయలరుఁ,
గ్రోశపంచక పరిమిత దేశమెన్న. 19

ఉ. పాడికిఁ బంటకున్మహిష పాళికిగోవృష భాళికెల్లెడ
న్వాడుక నొప్పునట్టి ఫల వారములీనెడి వృక్షరాజితోఁ
గూడినతోట లొప్పుటకుఁ గూర్చునదెట్టిలో యట్లరోగతం
బోడిమిఁ జెందిపావనతఁ బొందుచులోకు లెసంగఁ ద్యోదిక్, 20

సీ. క్రోశత్రయంబునఁ గుదురఁ గృష్ణాతీర
మన్నివిధంబుల నమల తఁదగి
తృణకాష్ఠ జలసమృద్ధికిఁ బశువృద్ధికి
సస్యఫలాప్తికిఁ జక్కఁగఁదగి
సుగుణసంపదయును సూనృతభాషణ
ల్గలసజ్జనావళి కలిమినిదగి
పొలుపైన కట్టడంబులుజలాశయములుఁ
దోటలుదొడ్లొప్పు నీటునఁదగి

తే-గీ. ఎట్టులెట్టుల నరసినఁ జుట్టుపట్లఁ,
సాటిలేనిది యిదెయని చాటుపట్లు
మెప్పుతగునని యొప్పింపఁ జెప్పుపట్లు,
ముద్దుగానుండు నదియొక్క మద్దిపట్లు. 21

కం. పాళములుగ నక్షత్రపు, గోళములు నెలంగు మేడ కుంగంబముల్లై
తాళములు మఱియునారీ, కేళములునుగాంచువారి కింగనుపట్టుఁ ॥

ఉ. తక్కినపండ్లచెట్లు ఫలి తమ్ములుకొన్ని సుపుష్పితమ్ములు
న్నెక్కుడుఁ బెక్కులై మిగుల తేఁజిన్నరొప్పెడి వింకఁగొన్నియుం
జక్కఁగఁగానుపింపఁగర సజ్జతఖేచర పంక్తికొప్పుట
న్నిక్కిలి మక్కువందెలుపు మేలిమివాక్కులఁ దన్నుతుల్లగున. 23

మ. నవరత్నంబులు కండెలెన్నులర యన్నాయల్మొదల్గాఁగ నా
సవిమైపుట్టుచు భాసిలుంగనుకనే యాదంటులా పోచలై
నవగాంగేయ శలాకలిష్టులలరు న్నాఁగాను జేలొప్పెడి
న్వివరింపంగ నటుండుకాపులజగ ద్విఖ్యాతి యీపంటదే. 24

ఉ. ఊరఁదటాక మొప్పెడిఁ బయోధియనుంగు కుమారినాఁగగం
భీరతచే విశాలతను విస్తరనిర్మల వారిపూర్ణతన్
సారస పుష్పరమ్యతని జాంతరజంతు సుఖానుకూలతం
దీరములం బ్రకాశిలుచుఁ దీరిచినట్టుల నొప్పు రేవులన్. 25

ఉ. చక్కనిగిన్నె కొమ్ములు విశాలపుపీపులు మూపురంబులుం
జిక్కనిమేనులుం గలిగి చిత్రపువన్నెల మీఱునెద్దులు
న్మిక్కిలిపాలొసంగుచిను మిక్కిలిపావన తంబొసంగుచుం
జొక్కపుదూడ లొప్పఁబాలు చుంగదగోవులు దొడ్లమందలన్. 26

చ. మితముగఁ బెంకుటిండ్లలరు మిక్కిలియెత్తు భరంతుకల్గియు
న్నతముగ గచ్చుగోడలుత నాబులుడాబుగ నొప్పుచావిడుల్
జతగవిశాలతం దగువ సారలుఁగొట్టులు వంటయిండులిం
కితరముగా గదుల్పడక టింట్లనురంజిలుఁ జూడముద్దుగన్. 27

చ అలరెడిఁబూరియిండ్లకన నబ్బురమైన విలాసమొప్పఁగాఁ
జలికినివాన కెండకును జంకిసుమంతయు నొందకుండని
చ్చలునుసుఖం బొసంగుచు వసారలువ్రాలిన నెత్తుతిన్నెలే
కలిగి తదంతరంబులు వికాసముగా విలసిల్లనెల్లెడన్. 28

ఉ. చాలగలీలగాఁ దనరు సందులగొందుల దొడ్లతోటల
న్వీలుగఁ దాటియాకులను వేసిపసందుగఁగుట్టి సింట్లకం
బాలెకనంగ రావునడి పట్టుననుండెడి నిట్టరాడుత
చ్ఛాలలనేక భేదములఁ జక్కఁగఁబెక్కులు పిక్కటిల్లెడిన్. 29

తే.గీ. మదురుగోడలు గలదొడ్ల మధ్యనున్న,
కుదురుగలమోక లీనెడిఁ గూరగాయ
లెదురుగానెట్టె యర్భకు లేగనైన,
బెదురుపెట్టక పసులూరఁ బ్రీతిఁదిరుగు. 30

సీ. భగవంతు నెల్లెడ భక్తిఁ గొల్చెడివారుఁ
బరమార్థతత్త్వంబు నెఱుఁగువారు
ధర్మమార్గప్రవర్తన మొనర్చెడివారు
ననుకూలభూత దయగలవారు
ఘనముగా నుబరోప కారకులగువారు
విబుధవిధేయత వెలయువారు
కానిపోనిదురాశ లూనకుండెడివారు
సత్పాత్రదానము ల్సలుపువారు
తే.గీ. నగుచు జనులుందు రయ్యూర సుగుణఖనులు,
బలిమిగలవారు నారోగ్య భాగ్యవహులు
నిత్యసంతోష నిలయులు నిరుపమాన,
విభవయుతులును సుందర విగ్రహులును. 31
ఉ. వాసము చేయుచుందురట వైష్ణవభూత్రిదశోత్తముల్సదా
భాసురపుండ్రముల్ సిగలుఁ బట్టుగలంచుల పంచెకట్లు సే
బాసుగ శోభిలంగ హరిభక్తికి రక్తికి యుక్తిముక్తికి
న్వాసికి నెక్కు భూవసతి పాండితి సార్థక తల్పికాశిలన్. 32
చ. వరగుణులంచుఁ జెప్పనగు వైశ్యులు కాపుర మున్నవారటం
బరగెడి వర్తకం బొకట బాగుగ సాఁగఁగఁ గర్షకత్వము
న్విరివిగఁ గల్గి గోగణము విత్తము ధాన్యము వృద్ధిఁ జెందఁగాఁ
గరమనురక్తి నెల్లరును గౌరవదృష్టిఁ గనంగ నొప్పఁగన్. 33
ఉ. కాపులు సార్థకాఖ్యఁగల కాలము గోగణ రక్షణంబు నిం
కేపును జెంది సంపద వహింపఁగఁ జేయఁగ సస్యరక్షణం
బోపికఁ జేయుచుండి వినయోక్తులె యెల్లెడఁ బల్కుచుండి మే
న్దాపక పెద్దలం గొలుచు ధర్మమొనర్తురు నిర్మలాత్ములై. 34
ఉ. అందఱిసుందరీ మణుల హార్నిశలన్ని జనాథ పాదము
ల్డెందములందిమిడ్చికొని కీకులు తాకులు లేక నెమ్మదిం
జెందిపతివ్రతాత్వమున జెన్నువహించుట ముగ్ధగుమ్మలం
చందఱుఁ బల్కఁగా నయిన యందమునుందగి యుందురింపుగన్. 35

కం. ఆడుమరఁట బాలకులటఁ, బాడుదురఁట భక్తినీతి పదపద్యంబుల్
వీడుమరఁటదుశ్చేష్టలు, కూడుదురఁటసుజనవరులకూటములందున్.

మ. ఇట్టులన్వృద్ధిఁ గన్న యూర మహితా హీనప్రభావుండుదు
ర్ఘటకార్యాచరణప్రవీణుఁడు మహాగంభీరుఁడు స్థిరుఁడుం
బటువిఖ్యాతిని గన్న ధార్మికుఁడు జంభారాతి భోగుండుకో
మటులన్మేటిగఁ దమ్మనాహ్వయ సుధీమాన్యుండు మున్నేర్పడెన్.

మానినీవృత్తము.

తమ్మనయొక్కఁడె ధన్యుఁడగున్నత తమ్మనఁజెల్లెడి పల్కఁదెసీ
తమ్మనవెల్లరెఱింగిరి తచ్చరి తమ్మనయమ్మున యమ్మునఁబూ
తమ్మననాతని వర్తనచెల్లుహి తమ్మనకుందురె యాతనిచే
తమ్మనఘమ్ము ప్రహృష్టదయాభరి తమ్మనఁగావిలసిల్లుసదా. 38

ఉ. ఈతఁడుఖ్యాతిమంతుఁడయి యిట్లలరారఁదదీయవంశసం
జాతులనన్యలెన్నువరు సన్వినఁదమ్మన వారునాఁగ వా
రీతనివారలై రిటులఁ నెన్నియొపౌరుష నామముల్తగు
న్ఖ్యాతలమందఁ దద్విధముఁ బొందినతమ్మన వారినెన్నఁగన్. 39

కం. పౌలస్త్యగోత్రయుతులై, చాలఁగధర్మార్థములను సలుపుచునిత్య
శ్రీలననేక కుటుంబము, లోలిన్శాఖోపశాఖ లొందుచు నగుచున్. 40

కం. భువినిట్టుల వర్ధిల్లుచు, భవుఁదాలిచి పూజసేయు పరిపాటినిదా
మివటూరి వారిశిష్యులు, గవిరాజిల్లుచు నటుండి కాలముఁగడపన్.

ఉ. తమ్మనవంశసంభవుఁడు దాతలతాతగు సుబ్బిసెట్టిచి
త్తమ్మునదేవభక్తియును ధర్మపురక్తియుఁ బిక్కటిల్లఁగాఁ
దమ్ములునన్నలుం దనదు ధాటికిదీటుగఁ బాటొనర్పనీ
తమ్ముగధర్మకార్యములు తద్దయుఁజేసెను ఖ్యాతికామునై. 42

కం. కంచాకోడూరనుని, ర్మించిరివిష్ణ్వాలయమున మేలగుభాగం
బుచితముగ నూరనుద్రవ్వించి రిపెను బావిచెరువు నెంతయుఁబ్రీతిన్.

చ. చెరువున కెన్నొ కోణములు చేసిరి కావలెనంచు జంతువుల్
పరువిడి దప్పిఁదీర్చికొన వచ్చియటొండొరు వుల్కనంబడన్
దొరకిన యల్పజంతువుల దుష్టమృగంబులు హింసచేయుటల్
జరుగమిఁ గోరి బెబ్బులుల భాగములన్నదిఁ గూర్చిరొంటనాన్. 44

ఆ. అల్లసుబ్బిసెట్టి కాత్మజుండగు వేంక, టాచలంబు సోదరాళిఁగూడి
తండ్రులేర్పఱచిన తత్తటాకాదుల, రహిని మెఱుఁగు వెట్టి రాణఁజెందె.

ఉ. పేరను వేంకటాచలము పెంపువహించిన ధైర్యసంపదం
దీరిన కాంచనాచలము దివ్యగుణాళి లసన్మణిప్రభా
పారతరోహణాచలము భాసురకీర్తి విశేషసంపదన్.
గేరెడిఁ గాహిమాచలము నిత్యవినిర్మల భక్తియుక్తుఁడై. 46

కం. ఆతఁడుగాంచెసుపుత్త్రుల, నాతతమహిమాఢ్యులైనయాఱ్వురనెంతేఁ
బ్రీతిని జెనుపఁగ వారలు, నాతరబడి ధార్మికులయి యలరిరివసుధన్.

సీ. పెద్దబ్రహ్మన్నయా నిద్దపు భక్తుండు
పెద్దబ్రహ్మకు నెన్న బుద్ధిపటిమ
చిన్నబ్రహ్మన్నయా వన్నెవాసిగలాఁడు
చిన్నబ్రహ్మకు నౌను జెన్ను నెన్న
మహితరామబ్రహ్మ మహితకార్యధ్వాంసి
విహితాప్తజనబుధసహితుఁడగును
పరగు లక్ష్మీకాంత మెఱుఁగుఁ జిన్మయుగుటి
మెఱుఁగెక్కుడగు లేదు తెలియఁగనఁదగు

తే-గీ. అల్లవీరేశలింగాఖ్యుఁ డెల్లరకును,
సల్లలితగతిహిత పడుచల్లనతఁడు
వేంకనాహ్వయుఁడగు నిష్కళంకతఁగను,
శంకరాంఘ్రిసుమాళి నిశ్శంకుఁడోలి. 48

తే-గీ. మొదటిముగ్గురు బిడ్డల ముద్దెఱుఁగరు,
నడిమియిఱుగురు నిఱువురు నందనులను
వేఱువేఱుగఁ గన్నారు వెన్కయాతఁ,
డొకఁడెబహుపుత్త్రిజనకుఁడై యొప్పనవ్వె. 49

కం. తనపేరునురామాఖ్యయుఁ,దనయులకిఁడె నాల్గవతఁడు దగునైదవయా
తనికిని సుబ్బారావును, జినలక్ష్మీకాంతమునను జెలఁగిరితనయుల్.

ఉ. వ్వారలలోని వెంకనయ వారితసత్వగుణాఢ్యుఁడై సదా
చారముగల్గియన్నలకు జంకుచునింటఁ బాలానఁ గార్యము
ల్తీరిక లేకయుండఁగడ తేర్చుచుమిక్కిలి కష్టజీవియై
యోరుపునేరుపుందనరి యొప్పనమాయకుఁడై ప్రకాశిలెన్. 51

తే-గీ. అతఁడువరియించె గంటసాలాన్వవాయ,
మందుఁబుట్టిన భద్రమ్మ నాపెపతికి
జంటయైనిర్వహించెఁ దానింటిపనులు,
పసులనిసుగుల రక్షణ పనులుగూడ. (ములో

కం. అలసతియందాఱ్వురఁదన,యులఁగాంచెంగొమరుసామికొప్ప మొగ
విలసిల్లుబుతువులోనా, వెలసిరిభూస్థలిని వారు విశ్రుతులగుచున్. 53

కం. మునుముందుగఁబ్రభవించిన, తనయుఁడుపిచ్చయ్యపరమ ధార్మికుఁ
డనఁగా, ననుజన్ములఁదనయులగతిఁ,గనివర్ధిలఁజేసెనిదిజగద్విదితంబౌ.

కం. ఒగినారయ రెండవసుతుఁ, డగునిత్యోత్సాహి వేంకటాచలమనఁగాఁ
దగునతఁడు పెదతండ్రికి,జగతిని గర్మములుసేయ జతపడపఁబడెఁ.

కం. పదపడిమూడవపుత్త్రుఁడు,విదితయశోధనుఁడుధర్మవేదిమహితుఁడు
న్నదయుడునరసింహాఖ్యుఁడు,కుదిరికగలధీయుతుండుగోవిదుఁడునగుఁ

కం. మీఁదన్నాలవ కొమరుఁడు, వేదాంతార్థజ్ఞుఁడగును వివరింపఁగసా
మోదుఁడుగోపాలాహ్వయుఁ,డాదరముగముచ్చటించునందఱితోడఁ

కం. ఏనవసూనుండరయన,
హీనోదారుండురామ కృష్ణాహ్వయుఁడీ
శానాంఘ్రికమలభృంగము,
నానందమయుండు నిర్మలాత్ముఁడు గుణియుఁ.

కం. కడపటియాఱవ సుతుఁడే, ర్పడెజ్ఞానమయుండు వీరభద్రాభిఖ్యుం
డడఁకువయోరుపుఁదీరుపు, గడనన్నెరుప్పువినీతి గలధన్యుఁడునౌ.59

కం. ఇఁకనెన్నఁగనొకపుత్త్రిక, వికసత్కమలాయతాక్షి వేంకటసుబ్బాం
బికపరదేశార్యుని సతి, సుకరామోదకరసుగుణ శోభితకలిగెఁ. 60

ఉ. ఇట్టుల బిడ్డ లేరుపడి యేపునవర్ధిలుచుండునట్టియా
పట్టునఁ బూర్వజన్మకృత భాగ్యవశంబున దారియేర్పడం
బుట్టెసుబుద్ధి వెంకనకుఁ బొందుగఁ జేరువనున్న బందర
న్పట్టణమందుఁ జేరనిటఁ బత్నికిఁబుట్టిన యిల్లునుంటచేన్. 61

ఉ. బందరనందు రష్కజన భాషసముద్రపు రేవుపట్టణం
బిందొక యప్డు మ్లేచ్ఛజను లేలికలై యలపేరుపెట్టిరం
చందతెలుంగనయ్యెడి మహా మహిమాంచితమిద్ద టంచునిం
కొందఱొ ప్రాజ్ఞవర్యులు రచించిన గ్రంథములోలిఁ దెల్పెడిన్. 62

మ. ధరణీశుల్పటుగర్వమేరుపడ సద్ధర్మంబులన్మానిదు
ష్కరులై యుండఁగ జామదగ్నిముని నీకన్వారిఁబోకార్చియా
ధరణింగశ్యపమౌని వర్యునకుఁ దా దానంబుఁ గావించిన
త్వరుఁడై యంబుధి వేడికైకొనియె నూత్నక్ష్మాతలం బిద్దడే. 63

ఆ. తపసిపూడినాఁగఁ దనరారుపట్టున, భార్గవుండుతాఁదపంబొనర్చి
వెలయఁ జేయనైన బృందావనంబిది, బందరువకుఁ బ్రకృతిపదమిదంట.

చ. ఇటులొకపూర్వగాథ తగు నేయది యెట్టుల నున్న నెంత యో
పటిమముఁ జెంది పూర్వమున భాసిలినట్టుల గుట్టులొప్పెడిం
గటకట కొన్ని తావులన గారములున్న గరుల్కనుంగొనం
బొటబొట కంటనీరొలుకుఁ బూర్వవిలాసము హెచ్చరించుటన్. 65

తే-గీ. ఉండుబందరు కోటను నొక్కభాగ,
మేమియును లేదు వివరింపనామ శేష
మప్పుడుండు నగర్త యొండిప్పుడొప్పి,
లోఁతున నెతొంటి రాణింపు లోఁతుఁ దెల్పు. 66

తే-గీ. అయిననటనిటఁ బ్రాయిండు లమరువీధు,
లుండుఁ జేరువ గిలకల దిండితనరు
నావలొప్పారు రేవుండు నడచుచుండు,
దినదినంబును నెగుమతి దిగుమ తులట. 67

ఉ. చేరువఁ బట్టణంబుతగుఁ జెన్నలరారెడి పెద్దవీధుల
న్నారస పుష్పశోభిత విశాలతటాకము లన్నరోత్తమా

గారవిమాన గోపురని కాయములంబు రసౌధశోభల
న్వారకరాజధర్మపరి పాలకులొప్పెడి హర్మ్యపంక్తులన్. 68

ఆ. విజయవాడనుండి వెడలించి తేఁ బస్త, కృష్ణకాల్వనాగు లేఱనంగఁ
బహుచజీవనంబు లిడుచుండుఁ బౌరుల, కెల్లరకునుమిగులఁగొల్లగాను.

ఆ. బీజవాడకిటకు బిరబిరఁ జనరాను, ధూమశకటమొప్పఁదోయధ్వకిని
బర్వములనువచ్చుబహు తైర్థికాళికిఁ, జాలమేలుఁగూర్పఁజాలునదియె.

మ. కలవెన్నో పురము ల్మహామహితము ల్కల్యాణ భూయిష్ఠము
ల్పలువన్నెల్బహుభంగులంగలవి యాప్రాముఖ్య మెందెట్టివా
రలకుంగానఁగరాని దద్దివనఁగా రాబర్టుసన్ పేటనాఁ
బోలుచుంజౌకపుఁజోటాకండునడుమ న్మద్దైనకోనేటితోన్.

సీ. వేనవేల్గజముల విస్తీర్ణ మొప్పెడి
నడిచోటఁ బనులెన్నొ నడచుచుండు
చుట్టుముందొకబారు కొట్టులొప్పారును
వర్తించుబహువిధ వర్తకమట
వానివెన్కనుమంచి వైశాల్య మునరొప్పు
వీధిలోనిటునటు వెలయుఁగొట్టు
లందును వాణిజ్య మందంబు గాసాఁగుఁ
దరగతి కొకతట్టు పరగునట్టు

తే.గీ. మఱియు నడిబార్లు వ్యాపించు మార్గములకు,
రెండువైపులనంగడు ల్మెండుగఁ దగు
దూరదేశాగతాచ్ఛ విస్తారవస్తు
సంతతులటుండుఁ గననెంతో సంతసమగు. 72

సీ. నీటుగా నొప్పుకోనేటిని ఱాలతో
ముద్దుగాఁ గట్టిపై హద్దు నరును
నినుపకంబంబులు నినుపగొలుసుఁ గూర్చి
తగునాసనములులో తట్టుననిడి
నలువైపు దారుల నిలువులరాతిబా
టలుతటాకమునశోభిల నొనర్చి

అట్టిబాటలకూట మదినట్ట నడుమాట
నటశిలా స్తంభంబు నమరఁ జేసి

తే-గీ. రాణమీఱంగ మేటిని శ్రేణులొనరఁ,
గట్టిబహుశోభ లందఁ గన్పట్టునట్టు
చూపుచుందురు పురపరి శుద్ధతపని,
చూచువారును బుగమును గాచువారు. 73

తే-గీ. అలరుబహుశోభ రామలింగాల యంబు,
రంగనాయకు నివివాస రాజముమఱి
భావనారాయణస్వామి భవనమునట
మీరుభయులును వసియించు మేటిగృహము. 74

కం. పలుమాఱౌ చతురస్థలిఁ,
బలు తెలుఁగులసభలుగూడి బహువిధమతశో
భలఁదెల్పు చరిత లన్నిబు,
ధులుసెప్పుచుఁగంద్రుమెప్పుతులమొందొప్పన్?

సీ. ధరణీసురి ప్రభువరులు కాన్నెగుల
వారిమేడయునిండ్లు వరలునొకట
శ్రీమంతుబిరుదుచేఁ జెన్నొందు నేర్లగ
డ్డాన్వయుల భవంతు లలరుఁజాల
శివిరాజాబొమ్మ దేవరవారిసౌ
ధంబొప్పుఁ దగుజమీన్దార్ల వింక
ఆనవాబుల దేవిడీ నిలయములందుఁ
బడని మేడలుపెండు పరగుచుండు

తే-గీ. బ్రాహ్మణశ్రేష్ఠుల విమతి వైశ్యవరుల,
వణిజవరేణ్యులవి మేడ లంచితములు
ఓలిఁబురసౌధ మునుహాట కాల యములు,
సాహుకారుల సత్రము ల్చాలఁగలవు. 76

సీ. మున్నునో బిల్డొర మొదలిడ్డ సర్వక
లాశాలశోభిల్లు లాలితముగ

ముంగమూర్నరసింహ ముఖ్యపాలితమయి
భాసిల్లు హైందవ పాఠశాల
ఆంధ్రజాతీయ కలాగార కర్మాల
యంబులొప్పెడిని నాఁడెంబుగాను
తగుఁ గ్రైస్తవుల యుపాధ్యాయ శిక్షా పాఠ
శాలమున్నార్కిచే స్థాపితమయి
తే-గీ. వానిశాఖలునిఁక వేలు పూనికగల,
బాలకుల పాఠశాలలుఁ జాలఁగలవు
బాలికా పాఠశాలలుం బరగునట్లు,
రాత్రిబడులును సాఁగు నిరంతరముగ. 77
ఆ. రాజధానిపురిగ రాజిల్లు నదిగాన, మండలాధికారి మహితసభయు
సర్వధర్మవిధి విచారణకర్తల, న్యాయసభలునెన్ని యోయలరెడి. 78
సీ. ఆపౌండరీకాంత మన్ని యాగంబులు,
చేయించు వారును జేసినారు
గణితలక్షణముఖ్య ఘనశాస్త్రముల నెల్లఁ
జదివించువారలుఁ జదివినారు
వివిధావధానము ల్వివిధకవిత్వము
ల్నేర్పించువారును నేర్చినారు
జంత్రగాత్రంబుల సౌకర్యయుతముగాఁ
బాటనేర్పెడివారు పాడినారు
తే-గీ. రాజకీయభాష రాణనాటకముల,
నీటుఁగన్న పటిమ నిరుపమాన
మైనగారడీయుఁ బైనటాలెత్తుట,
గొలుసుఁద్రెంచుటలనుగుశలులుంద్రు. 79
ఆ. అదియేమిచోద్యమో, య్యాదిఘనమగువిద్యయనుచునభిమతిఁగనున
య్యాదిమొదలిడినేరిచికొని, విదితులుతామగుచునుంద్రువివరింపనిటుల,
సీ. పలుతెలుంగుల నేత బహువిధములఁ జేత
యూరఁ జేరువయూర్ల మీఱుచున్కి

పలుపసందులనొప్పు బలెహాయలును మెప్పఁ
గలకలంకారియుం దలరుచునికి-
పలుయంత్రములబల్మిఁ బటుకర్మములకల్మి
యందందుఁ గ్రమవృద్ధి నందుచునికి-
పలుమాదిరులచేతి పనులొప్పనగుభూతి
యెల్లప్డుకొల్లగా నెసఁగుచునికి-

తే-గీ. ఆదికాలంబునుండి ఖండాంతరముల,
దూరరాష్ట్రంబులందు విస్తారయశముఁ
గన్నవారల తోవర్తక మ్మొనర్చు,
చుండుపరిపాటిమావీటి కుండుమెండు. 81

కం. పొగయోడలుఁ బొగబండ్లిం,
పగుదేశపు శకటపంక్తి యనువైయుంటన్
దిగుమతు లెగుమతు లొప్పెడిఁ,
బగలురేయనక యెప్డు బహుళరమ్యములై. 82

సీ. వేదశాస్త్రములభూవిభులవిద్యనుగూడ
నారితేరియుఁ దెల్వి నతిశయించి
న్యాయవాదిత్వము న్రాజకీయోద్యోగ
మునుఘనపాండిత్యములుఁ గలిగియు
అగ్రహారంబుల ననువైన భూముల
వరుమానములువచ్చు వసతికలిగి
వడ్డివర్తకమును వరయాజనంబును
పాధ్యాయతయువైద్య పత్త్రికాధి

తే-గీ. పత్యములవృత్తు లొప్పారి ప్రబలులైన,
వైదికులునియోగులు వైష్ణవులును
మూఁడు తెలుఁగుల వ్యాపార్లు గూడమఱియు,
లింగధారులు విఘనను ల్వెలుఁగుచుంద్రు. 83

సీ. దేవభాష యొకింత దేశభాష మఱింత
దేశాధిపతిభాష తివిరికొంత

నేరిచి లెక్కలోఁ దీరుపుఁ జెందియు
శమమును దమమును జాలఁ గలిగి
వస్త్రవాణిజ్యంబు వరధాన్యవర్తకం
బుప్పుబీయమునంపుచుండుపనియు
కలపయు నాపకాల్కడలి సున్నముఁ గాచ
వస్త్వాదు లిటకు రాఁ బట్టుపనియు
తే.గీ. సమరఁగా వాని క్రయవిక్రయములు సేత,
వడ్డిరాఁబడి పొలముల వచ్చుబడియుఁ
బ్రబలి దేవావనీసురభక్తి కలిగి,
వైశ్యులొప్పుదు రనుపమ వైభవముల. 84
సీ. రాజభాషాపరిశ్రమ చేసి బహుపరీ
క్షలఁ దేఱి యుద్యోగములు గడంచి
చాలరంగులపను ల్సరసంబుగాఁ జేసి
దూరదేశములనుం బేరి కెక్కి
బహువిధవాణిజ్య ఫలమునుం బొందుచు
స్థిరజీవనంబులం బరగుచుండి
పలు తెఱంగుల చేతి పనులొనర్చుచు వాని
లాభంబులును గీర్తి శోభయుఁ గని
తే.గీ. వెలయుచున్నారు పురినాడి వెలమవారు,
కాపురంబుండి యున్నారు కాపువారు
మఱియు నితర చతుర్థులు మహితగుణులు,
సత్యసంధులు సాధువులు సౌఖ్యవహులు. 85
సీ. సింధుప్రయాణము ల్సేసి గడించుట
నోడలు న్మేడలు నొప్పునుంద్రు
బహువిధాభరణము ల్మహితము ల్నిర్మింప
ఖ్యాతిని భూతిని గాంచుచుంద్రు
వివిధాంబరములు కావించు విన్నాణము
నేరుపుం దీరుపీ మీఱుచుంద్రు

చిత్రపటములు రచించునైపుణ్యము
వన్నె చిన్నెలఁ గూర్ప వరలుచుండ్రు

తే.గీ. నవ్యవిభవము లొనగూడు నావికులును,
ఘనతఁ జెందిన యలస్వర్ణ కారకులును
వరశివారాధనపరులు వస్త్రకరులు,
రమ్యగాత్రంబు లొప్పువిగ్రహ కరులును. 86

సీ. సయ్యదు ల్మొగలులు చాలగా షేఖ్పఠా
నులు నాఁగ నాల్గు తెగల తురకలు
సున్నీ ల్షియాలన నెన్ని కొమతముల
నెగడుచుఁ దమనమాజ్ని యతివిడక
నియమిత దినములఁ నయమార్గములఁగూడి
యాఖురాన్పఠనంబు నాచరించి
మొహరమే తేఱఁగా విహిత ధర్మంబున
బహుశోభ నెరవేర్పఁ బడనొనర్చి

తే.గీ. బలు మొఖాసాల నృపదత్త భరణములను,
వర్తకంబుల నుద్యోగ వైభవములఁ
జేతిపనులను సముచిత ఖ్యాతిఁ గనుమ,
హమ్మదీయులు గలరీ పురమ్మునందు. 87

ఉ. బాలురు బాలికామణులు బాగుగవిద్య గడించు నట్లుగాఁ
జాలపరిశ్రమంబుఁ గొని చక్కఁగ నేర్పుచు నైజ సన్మతం
బొలిసమస్త మానవుల కూరకబోధయొనర్చి యెల్లర
న్నిలఁగఁ జేర్చికోఁ గనుచు లెక్కకు నెక్కువయుండ్రు క్రైస్తవుల్. 88

సీ. తఱచుగా మేటి సత్సభలు గూర్చియు
నుపన్యాసంబు లిప్పించు సలసరసులు
బహుసమాజము లేరు పడఁ జేసి యందందు
వర్ధిల్లఁగ నెడి విద్యార్థి జనులు
కాలోచితంబుగా లీలల గుమిగూడి
తగువిధి నెసఁగంగ సగుసబలఁబు

బహువిధోత్సవములు రహినొనర్పంగనా
సక్తిఁ జెందుచునుండు భక్తవరులు
తే.గీ. వీనులకునింపటుండఁగ మానసంబుఁ,
దనియఁ జేసెడి మంగళధ్వనుల వాండ్రు
భరతశాస్త్రం బెఱింగిన పటిమగలిగి,
యున్న వేశ్యలు నున్న వారూరి నిండ. 89
సీ. నిఖిలభూతములకు నిత్యోపయుక్తంబు
లగుచెఱువులమర్ప నైనవారు
భక్తాళి సేవించి పరమందు నట్టిదే
వాలయంబు లమర్ప నయినవారు
అన్య దేశాగతు లైన దరిద్రుల
కన్న సత్రములిడ నయినవారు
పరపురములనుండి వచ్చుపండితులకు
నర్థమిచ్చి భరింప నైనవారు
తే.గీ. అందు నెవరైన నిందుండ నభిలషింప,
నిల్పఁదగిన యుపాధులు నేరుపఱచి
తగినవిధములఁ గాపాడు ధార్మికాళి,
యెందఱో యున్న వారమా బందరందు. 90
తే.గీ. ఇట్టిపొందిక లొప్పిన పట్టణంబుఁ,
జేరఁదమ్మన వెంకన్న కోరుటరయ
భాగ్యకాలంబు రాఁబట్టి పదవిపట్ట,
ననువుగాబుద్ధి పుట్టె నంచనఁగ వచ్చు. 91
చ. కలిగిన భాగ్యసూచనకుఁ గారణమేమయి యుండవచ్చునో
తెలిసికొనం బ్రయత్నపడ దివ్యదృగీక్షణమున్న వారమా
కలవిధమింక నే మగునో కానఁగ నైనదొకండు తెల్పెదన్
సలలిత రీతినమ్మనగు శాస్త్రమును న్వివరించి చెప్పుచున్. 92
కం. ఆతనియైదవ సుతుఁడుమ, హీతలవిఖ్యాతరామ కృష్ణార్యుండీ
భూతికిఁ గారణమైతగు, జాతకముకలట్టిఁడనుచు శాస్త్రవిదితమా. 93

ధా ర్మి కో ల్లా సి ని.

ఉ. శ్రీముఖ వత్సరంబు నను శీతలవేళను బుష్య శుద్ధమం
దా మొదటం జెలంగు తిథినర్కజవాసరరాత్రి మూలపో
గామణి వచ్చుతారఁదగు కాలపు వృశ్చిక లగ్న మందునా
నా మఱునాఁడు పస్నసమయంబునఁ గాంచిరి రామకృష్ణయ్యర్. 94

తే_గీ. కన్న తలిదండ్రులకు మోద మున్న నరుదె,
ఉన్న స్థితిగతు లిటఁగను చున్న వారు
వన్నె గానుండు ననవిను చున్న వారు, 95
మిన్న సంతోష మందులే యున్న యెడల.

కం. కవిబుధులు తనువు నన్నళి,
రవులర్థము నందుమాట రవిజుఁడు విద్యర్
భువిసుతుఁ డాజిట రాహువు, 96
తవి లెగురుఁడు లాభమునఁ బదపడి ధ్వజంబుర్.

సీ. శ్రీముఖాబ్దమున నే శివగురు బుధభక్తి
శ్రీధీలెసంగెడి చెల్వుఁ గలిగ
పాపమై యుపకారి బహుధని నెరదాత
ధర్మజ్ఞుఁ డునుమంత్రి తానయయ్యె
పాడ్యమి గాబహు పరిజన సంపద
జ్ఞానంబు ధనముశృంగార ముఁగనె
తొంటియాషాఢమై యుంటచేతను బుద్ధి
ఖ్యాతిసూక్ష్మగ్రాహి కత్వమబ్బె

తే_గీ. వృశ్చికంబాట నౌదార్య వినయగుణము,
లుండిమృష్టాన్న మొరులకు దండిగనిడు
ధనువుశశి చెందఁ బ్రాజ్ఞుండు ధార్మికుండు,
జనహితుఁడు దేవ భూసురార్చన రతుఁడగు. 97

కం. శనిదినమునఁ బ్రభవించుట,
యునుయామ్యాయ నమునందు నుద్భవ మందం
గనుటయు జతపడి సాహస.
మునుగోపముఁ బట్టుదలను మొలపించెఁగటా. 98

సీ. బుధుఁడుశుక్రుండును బుట్టులగ్నమునందు
నుంటచే జ్ఞానియు నుచితవక్త
ఆలోచనగలాఁడు నాయువొప్పిన వాఁడు
ధనగుణలావణ్య ఖనికుమియును
మృదుభాషి సదయుఁడు మేటికీర్తిగలాఁడు
స్త్రీప్రీతి వస్త్రసంప్రీతి యుతుఁడు
ధనదాతగణిత శాస్త్రజ్ఞుండు సుఖియస్త్ర
వేదిదృఢ శరీరి సాదరుండు.

తే_గీ. తీర్థయాత్రలోనర్చెడి దేవహితుఁడు,
భాగ్యవైషమ్య మొకకొంత పరగునతఁడు
నగునటంచును శాస్త్ర మండగపడునది,
తగునుసుమ్మనఁ బ్రత్యక్షముగఁ గలదిట. 99

ఆ. బుధుఁడుశత్రురాశిఁ బొందెనాతండష్ట,
మాధిపుండు భృగుఁడు వ్యయపతియగు
తనదుజనులెశత్రు తతియయి కష్టన,
ష్టములొనర్తురట్టె యమరెఁ గనఁగ. 100

చ. రవియును జంద్రుఁడున్ధనపు రాశిఁబ్రకాశిల నల్పతోషివై
యపుమితమైన విద్యగల యాతఁడు శోభనవంతుఁడుంబ్రతా
పవిలసితుండురోగి ధనవంతుఁడు యౌవనమంకురింపనే
ప్రవిమల రాజమాన్యతయుఁ బాగ్యవముంగను నట్టెమైతగన్. 101

కం. శనివిక్రమమున స్వస్థతఁ,
గనియుండుట నాయువెచ్చు కలిగిప్రతాపం
బునుబొంది ముదము లేమియుఁ,
దనసోదర వృద్ధియుఁగని తనరునటాయెన్. 102

ఆ. వాహనమునఁ గుజుఁడు పడిగృహచ్ఛిద్రంబు,
బాల్యమునను దండ్రి మారకంబు
తగనియింట నునికి తల్లిదీర్ఘాయుస్సు,
బందుగులను రోయు పనియునిచ్చె. 103

కం. ధీరుండతి సుఖమోక్షపు,
దారికినను వైన యట్టు ధర్మరతుఁడుగా
నాఱిటిరాహువు వ్యయమునఁ,
జేరిన కేతువును జేయుఁ జెలఁగు నటులనే. 104

ఉ. ఆయమునం దెసఁగు గురుఁ డాయువువిద్యధనంబు నిచ్చియా
దాయము పెక్కుభంగులస దాయొనగూడుచు నుండికీర్తిసం
ధాయక సుప్రతిష్ఠలు ముదంబునఁ జేయుచు భాగ్యవృద్ధితోఁ
బాయనినిష్ఠనుండస దుపాయమొనర్చున దిచ్చటం దగున్. 105

తే-గీ. కేంద్రమందును శుభులిద్ద ఱుంద్రుగాన,
నాఱిటనుమ్మాటఁ బాపులున్నారుగాన
గురుఁడులాభంబు నందును బరగుఁగాన,
నాయురారోగ్య భాగ్యంబు లతిశయిల్లు. 106

చ. ధనమున భాగ్యరాజ్యపులు తద్దయుబల్మిఁ జెలంగుచుండనా
ధనపతి లాభమందలరఁ దాజయశాలిగనర్కసూతి స్వాం
శనుగొని స్వస్థుఁడై గురుని చక్కనిచూపొన గూడియుండఁగా
ధనమును లాభమున్జయము ధాటియుఁ గీర్తియు నబ్బుటబ్రమే? 107

ఉ. పాచకుఁడైన చంద్రుఁడిడు వస్త్రసుభూషణ లాభసౌఖ్యముల్
పూచిఫలించు నట్టులల భూబలరాజ్య విభూతిధైర్యముల్
యోచనచేయు బుద్ధిమఱి యుత్తమభోజన ముత్సుకత్వముల్
యాచకుల న్భరించెడి సమర్థత యన్నియు నీడనొప్పెడిన్. 108

తే-గీ. ధురధురాయోగ మొప్పు బంధురతరమయి,
సకలసౌఖ్యంబు లిచ్చును సారములగు
విపులసత్కీర్తి వెలసెడి విపులయందు,
సరవిధర్మార్థకామ మోక్షములు కలుగు. 109

సీ. పర్వతయోగంబు ప్రభుతయశంబిచ్చు
ముప్పదియైదేడు లొప్పఁగానె
సుఖయోగమిచ్చు సత్సుఖమును బదియాఱు
వత్సరంబుల యీడు వచ్చునపుడె

విష్ణుయోగము బహు విభవభోగములిచ్చి
ధనిని గుణిని జేసి దాతఁ జేయు
తగఁ జతుర్ముఖయోగ మొగిజయి నృపుఁ జేసి
సత్కార్యము లొనర్చు సరణిఁ బెట్టు
తే-గీ. యుగ్మయోగము రాజత్వ మొనరఁ జేయు,
మారుతంబొను దురితాప హారకంబు
ఇంక నిట్టివికల వెన్నొ యెన్న లేక,
గ్రంథవిస్తరభీతి సంగ్రహ మొనర్తు. 110

ఆ, ఇట్టికోటియొప్పు నట్టియీతం డొక, పట్టిగాను బుట్టి యుట్టిపడనె
మెట్టబాదరందుఁ బుట్టియుండునుబుద్ధి, దిట్టమైనపదవి పట్టుటకును,

కం. పదియాఱేండ్లతనికిఁగా, నదనపు డొక కొంతయగుచు నభివృద్ధిఁ గనెం
బదపడియావనమందును, బిదపందగ ముప్పదైదు పేరిమి యెచ్చెన్.

చ. రమణియు మంచిజాతకపు రాణకలట్టిది కూడె మేలిదే
రమణుల భాగ్యమన్నులును రాణులవీశులు క్రుంగఁ జేయునా
క్రమమున జాతకంబులిలఁ గానఁగనొనిదియట్లు కాక పెం
పమరఁ బరస్పరంబుఁ దగు నందునఁ బొందికఁ జెందిమీఱునా. 113

కం. ఇందులకు గుత్తుకాఁగల, సందేశము పెండ్లియైన సంవత్సరమే
యందుకొనె భాగ్య మినుమడి, పొందికఁ గన్నట్టుజనుల బుద్ధికిఁ దోఁపన్

చ. ఇదిసరి బందరందు వసియింపఁగ వచ్చిన వెంకనాహ్వయుం
డదిమొదలబ్ద యుగ్మమున కయ్యమరాలయ మందెఁ బుత్త్రిసం
పదఁగను భాగ్యమాతనికిఁ బట్టియుఁ బట్టఁగ లేదు వారిసం
పదలుగనంగనా పదవి బాహుబలార్జన మాత్రజీవిగాన్. 115

ఆ. ఒక్క జ్యేష్ఠసూనుఁ డుపనయనంబయి,
యున్నవాఁడు మిగిలి యున్నవారు
పిన్నవారు వారిఁ గన్నార లున్నారె?,
అన్నిమీరె యగుట వన్నెమీఱె. 116

కం. పాదంబీయూరనునిడ, సోదరులాఱుగురకగ్రజుఁడుపిచ్చయ్యే
పాదుకొలిపె వాణిజ్యం, బాదుకొనిరితమ్ములెల్ల ననువర్తనచేన్. 117

ఆ. పూనికయునుశ్రద్ధఁబూనిపిచ్చయ్యయే, పాటుపడెనటంచుఁజాటవచ్చు
వీలుఁబట్టితొలుతనెల్లూరనీయూరఁ, గిటుకెఱింగిచేసెఁ గృషిఫలించె.

ఉ. బట్టలవర్తకంబునకు బాగుగనెన్నికకెక్కినట్టిదీ
పట్టణమంచు నిందుఁదమ బంధువులైతగు మేనమామలీ
గుట్టునెఱింగి యీపనినె కోర్కెనొనర్తురటంచు నెంచిచే
పట్టిరదే మహాస్థఁగాని పట్టినదెల్లను బంగరైతగన్. 119

తే-గీ. కలిసివచ్చెడి వేళరా వలయుఁగాని,
దానదాన యటంచు వెల్లువ కెనగవచ్చు
దినదినంబును మఱియెచ్చు దీనిమచ్చు,
సుకరముగఁ గనలోక నాటకమునచ్చు. 120

ఉ. ఆయెవివాహముల్వరుస నందఱికాయయి వేళపట్టులల్
స్థీయుతులంచు నెల్లరను తేజమునబ్బెను సాహుకార్లకున్
నాయపు వన్నెవాసులుక సంబడినయ్యెను ధర్మకార్యముల్
చేయఁగనై యశంబుఁగని శ్రేష్ఠులుసార్థకనాములైరిటన్. 121

తే-గీ. అట్టిపట్టందె పిచ్చయ్య యభ్యుపాద,
సేవఁగోరుచు రజితాద్రిఁ జేరనరిగె
గట్టిపట్టొప్పనగు వర్తకంబుగానఁ
గడఁగితమ్ములు దానిని నడపఁబూన. 122

కం. పిచ్చయ్య భార్యపతియని, యచ్చుపడిన పేరజరిగె నాయూర్ స్త్రీ
లచ్చుపడి మచ్చికంబడి వచ్చుబడియుమీఱభాగ్య వైభవమలరెన్.

ఆ. అంతఁగొంత వడికి నైరివిభక్తులు, ఇంతమేల్మిఁదమకు నిచ్చిచనిన
యట్టిపిచ్చయ సతియెట్టయెదుటనున్న, నిల్లునిలిపిభాగమీయనైరి!

ఉ. పెద్దగు వేంకటాచలము పిచ్చయపిమ్మట నన్నయిచ్చెను
న్బెద్దగు బ్రహ్మయాహ్వయుని పేరిలనిల్పఁగడంగునానయి
ట్టిద్దఱు వేఱుగామిగిలి యేర్పడుపెద్దగు నారసింహమా
యొద్దిక బుద్ధిముద్దులున నోన్నతివర్తన చేయుటొప్పెసన్. 125

కం. పెద్దలయెడ సద్భక్తియుఁ, దద్దయు విశ్వాసమఖిల ధర్మములందు
న్నొద్దికఁ బిన్నలయెడఁ దగు, నిద్దములై యున్ని యొప్పు నియతిగలాఁడౌ
ఆ. అలయుడత్తు వంశమందుద్భవించిన, నాగరత్నమనెడి నాతిమిన్న
నాదినుద్వహించి యాపె యందుంగనె, ముద్దుగాను సుతులనిద్దఱిని.
కం. ముందొదవిన సుతునకు నా,
నందముగాఁ బిచ్చయయను నామమిడియుఁ గొ
నందను సుబ్రహ్మణ్యమ,
నందగు పేరుంచి పిలిచె నరసింహమొగిన్. 128
చ. తనమమకార మున్మిగుచు తమ్ములయందొలి వాని జ్యేష్ఠనం
దనుఁడయి పుట్టుటుండఁగను దానికిఁ దగ్గుగ నామమద్దియే
పొనరిచి కొంచు నేరుపడి బుద్ధులు సెప్పెను లోకమంతకా
వెనుకటి పిచ్చయే యనఁగ వెల్లడి కాదె తదర్థముల్లనన్. 129
ఆ. అంతఁ గొంత కాలమరుగంగఁ దుదిపేర, భద్రుఁడం దెనభవు భద్రపదము
అతనిదత్తపుత్రుఁడాయె సుబ్రహ్మణ్య, మిచ్చగించి తండ్రియిచ్చెఁగాన.
కం. మఱికొంత కాలమేగ,
న్నరసింహము కూడ రౌప్యనగముం జేరం
దఱియగుడు వయిన మెఱుఁగనె,
సరసుండ తఁడౌటఁ జేసెఁ జక్కనియూహన్. 131
కం. అట్టుల యోజించియుఁ దన,
పట్టులఁ దానొప్పగించె భారితలలోనన్
దిట్టయని మదికిఁ దోఁపం,
గిట్టెడి హితమొప్పు రామ కృష్ణాఖ్యునకున్. 132
తే-గీ. మున్నె పిచ్చయ్య నెన్నన యోన్నతుండు,
వన్నెకిం కెక్కఁ జేరెనా పిన్నతండ్రి
యొద్దననుసట్టె ధర్మపు బుద్ధికుదిరెఁ,
బెద్దపేరంద నౌనట్టి యొద్దికఁ గనె. 133

చ. అతఁడెకదాగుణాభరణుఁ డన్నివిధంబుల వన్నెకెక్కఁగా
హితపడి సజ్జనుల్మదికి నింపగు ప్రీతిని జెప్పికొందురీ
వితమె ప్రశస్తమంచితఁడె విశ్వసనీయుఁడ టంచు ధాత్రిపైఁ
గతయిదియొప్పఁగా దెకల కాలము ధార్మికు లిచ్చమెచ్చఁగన్. 134

సీ. ఇతనిఁబట్టియెకాదె యీతనికులజులఁ
బేర్కొంటినిండేను బ్రీతితోడ
ఇతనిఁబట్టియెకాదె యీతనిపురమును
వర్ణించి నాఁడను వాసిమీఱ
ఇతనిఁబట్టియెకాదె యీతనిపూర్వుల
పల్లెవర్ణించితిఁ గొల్లగాను
ఇతనిబట్టియెకాదె యీతనిదేశము
న్దేశస్థసుజనులం దెలిపినాఁడ

తే.గీ. ఇట్టిలోక్కఁడు మహితుఁడై యెన్నికఁగనఁ,
గాదెయిద్దంత వెలువడి ఘనతఁగాంచె
తనదుదేశముఁ దనయూళ్లఁ దనదుజనులుఁ,
దానుఁదనరెద రాచంద్ర తారకముగ. 135

మ. తరమేయేరికినైన నిట్టిపదవుల్ త్రామెన్ని జన్మంబులో
వరుసంగాంచుచు నట్టిపట్టులమహా భక్తుండునుర్ జ్ఞానియై
కరమామోదము గల్గియుంచుకకళం కంబైన లేరున్న నే
పరగుంగామృత జీవుఁడై వెలయునా భాగ్యంబుసామాన్యమే? 136

శా. వేదాంతంబులు పన్యసింపనయిన న్వేదాలు వర్ణించిన
న్వాదాలందుఁ బ్రవీణతంగనిననే వాక్యార్థము ల్సేసినం
గాదేఁబట్టపరీక్షల న్గెలిచినం గైవారముల్పొందినన్
మీఁదంగీర్తిశరీరులై వెలుగనా మేల్మింగసంగల్గునే? 137

ఆ. మాటఁజెప్పఁగలరు మాటునఁజాటునన్,
బూటకంబులాడి మూటముడుచు
పాటెకొనిధర్మ పాటవమున్నాని,
నేటితెంగిచేయు సీటుఁగనిరె? 138

ఉ. చెప్పినరామకృష్ణయయుఁ జేసినపిచ్చయ యట్టులుండఁగా
నొప్పుగనున్నదిద్దియని యూహనుగాంచి ముదంబునంది బ
ల్మెప్పుగఁ జెప్పికోఁగలుగు మేమునుమీరును వీరువారలు
న్గొప్పఫలంబుఁగూర్చికొనఁ గూడునెయింతటి మేల్మియేదిలన్? 139

చ. తెలిపిరి కర్ణుఁడున్శిబిద ధీచులు దాతలటంచు నెఢ్ఢామే
న్వలిచియొసంగిరంచునది వాసియె? మేనును బ్రాణమీయఁగాఁ
దలఁతురె డబ్బుదాచుకొని దానికిసీయవిపోలవంచు నా
విలువగలట్టి దాధనము పిచ్చయవెచ్చముచేసెఁ బూర్తిగాన్. 140

ఆ. ధార్మికునకుఁ గాని ధర్మంబు కనరాద,
టంచుబుధులు చెప్పు మంచిమాట
ఇతఁడొనర్పఁజెప్పు వితరణ వివరణ,
మెల్లఁగనఁగఁ దెలియు నెల్లరకును. 141

చ. ఎవరికిఁజిన్ననాఁడు భరియించెడి పెద్దలు లేకయుందుర్గో
ఎవరుపరుల్ముద్దయ వహించియుసాకిన మన్కిఁగందురో
ఎవరికి నాపదల్వరుస నేర్పడుఁజిన్నత నానవారెపో
ప్రవిమల ధర్మరక్తియును భక్తివిరక్తియు ముక్తిఁ గంద్రుసూ. 142

తే-గీ. ఇట్టిపద్ధతిలోకానరట్టెకాదె?
గట్టియుండలు గలవారి గుట్టుఁదెలియు
పుట్టుగతులింక లేకుండు నట్టిదశలె,
పట్టిచెడుచున్న విధమునున్నట్టు కనమె? 143

కం. మనపిచ్చయ వృత్తమువిన, ధనికతయొండట్టులుంచి తక్కినవరయం
గనెయిట్లాతఁడుకావలె, ననియెపురాకృతముచేసి నట్లనిపించున్.

ఉ. కొందఱు పూర్వకర్మమనఁ గోపముఁజెందుచుఁ గొట్టవత్తురే
మందము వారిసాహసము నజ్ఞతగర్వము ధూర్తలక్షణం
బెందునుగానరానివని యెంచఁగలంతవియానదే మనన్
డెందముఁజేరి కర్మమె నటింపఁగఁజేయును వారినమ్మయిన్. 145

తే.గీ. పూర్వకర్మాను గుణముగా నుర్విజనులు,
మంచియును జెడుగు లనుభవించుచుంట
నాటకంబట్లు కనుచున్న మాటమఱచి,
బూటకంబులు సెప్పికో వాటమె? కట! 146

ఉ. పిచ్చయ పిన్ననాఁడెకని పెంచినతల్లి పరాంబ పాదముల్
మచ్చికఁగొల్వఁగాఁ జనిన మాతృవిహీనత నొంది యెవ్వరో
యిచ్చగలారు చేర్చి భరియించినఁగాలము నెట్టికొంచుఁబో
వచ్చును లెమ్మటంచ నెడి వన్నె ఘటించెను బూర్వకర్మమే. 147

ఉ. దానినిబట్టి యేర్పడెని దానముదీనను బుద్ధినిద్ధమై
కానఁగ వచ్చు స్త్రీలనుని గర్వమునంగని యమ్మయమ్మయం
చూనినశ్రద్ధఁగోఁ బిలిచి యొప్పగవారల ప్రీతిఁబొందఁగా
నైనవిధంబు చొప్పడియె నద్దియడంకున యాఁగదాఘరన్. 148

మ. పదియాఱేడుల ప్రాయమప్పుడుమహా పత్తందనా వేళరా
సదయుండౌజనకుండు శంకరనివా సంబుఁ బ్రవేశించె నం
పదలెన్నున్నను బాధ్యతల్గలిగి చే పట్టంగలారుండమిం
గదదీనత్వము దాపరించుమది జంకం బూర్వకర్మంబునన్, 149

ఉ. ఇందుల నేర్పడం గలిగె నెంతయొయోరుపు నేర్పుతీరుపు
ల్మందత మాయఁగాఁ దనకు మాన్యులుకన్పడ నైనవారికి
న్వందనము ల్పొనర్చుచును వారలదీవనలందు చుండియా
పొందికలం జరింపఁగను పోడిమినేని పుణత్వముంగనన్. 150

సీ. తల్లిదండ్రులకుండు దండిప్రేమముగల
యట్టిబంధువు మేన యత్తయొయని
జగమెల్ల నెఱిఁగిన సంగతియాటచేఁ
బిచ్చయ్యకండగా వచ్చుననుచుఁ
దండ్రియే యూహించి తగుననిపులవర్తి
పరదేశయాభిఖ్య పడతియైన
సోదరి వేంకట సుబ్బమ్మ నీకొల్పి
తత్పుత్రి నిజపుత్రు దారఁజేసె

తే-గీ. కోడలయ్యెను దనమేనగోడలె యని,
యల్లుఁడయ్యెను దనమేన యల్లుఁడె యని
యన్నయును జెల్లెలానంద మందుచుండి,
బెరుకు లేకుండఁ బరగిరి మురిపెమునను. 151

చ. తమజనకుండు పోనయినఁ దద్ఘనదుఃఖముఁ బాపికొంచు నే
క్రమమున నోమెలంగఁగనఁ గాసతి వేంకట సత్యనాగర
త్నము జతపడ్డఁ దద్ధితము నన్మతియా పెగుణాల ముద్దునం
దమినిహ సౌఖ్యముం బడసె ధార్మికపాళికి దల్పమే కదా. 152

ఆ. కొలఁదికాలమిట్టి యలవాటుకాఁగానె,
కాంతకానఁ బడియె గర్భవతిగ
సకలలాంఛనములు సక్కఁగా జరుగుచు,
మాసపూర్తియాయె మానవతికి. 153

మ. అనుకూలప్రసవంబొగి న్జరిగె నత్యానంద పాథోధిలో
మునుకల్వైచిరి బంధుమిత్రజనము ల్ముద్దైన పుత్త్రిందువు
ట్టెను బిచ్చయ్యకుఁ గష్టము ల్వెనుకఁ బట్టెన్నందు మేలాసటం
చనికో దంపతు లాత్మలం గనిన యాహర్షంబదే పాటిదో. 154

ఆ. పాడుపూర్వకర్మ ఫలమదెందున్నదో,
యేదికొనుచు నటకె యెటులఁజనెనో
వారువీరెఱుంగఁ బేరైనఁ బెట్టలే,
దట్టిపట్టి నిట్టి గిట్టనెట్టె. 155

ఉ. కామమొ మోహమో యెదియొ గర్భవిపాదము మిక్కుటంబు కాఁ
గా మమకారముం బెనిచి గాముగఁ బీడయొనర్చుఁ గాదె తా
నీమముతో నెదిర్చి మది నిల్పి జయించెను దద్వికారముల్
ధీమహితుండు పిచ్చయ జితేంద్రియతం గని పట్టులెక్కనే. 156

ఉ. అంతట నైనవీడక మహాపదముంచెనె పూర్వకర్మమే
చింతకొకింత యేఁ దెలుపి చెందదెయేమన వచ్చునక్కటా
కాంతయనుంగు నెచ్చెలి వికాసపుముద్దుమొగంబుగల్గున
య్యింతియుఁ బాసెఁ బిచ్చయ నహీనమనోవ్యథయావరింపఁగన్. 157

ఉ. ఎంతధనంబుగల్గినను నెంతటిమంచిగుణంబు గల్గిన
న్శాంతియు దాంతి యెంతటివిశాలతగల్గిన నాసల్గినన్
భ్రాంతులడంగనైనను విరాగములుప్పతిలంగనైనఁదా
నింతయు మానకంతయు వహింపఁగఁజేయును గర్మమందటన్. 158

మ. అకటా పిచ్చయ భాగ్యహీనుఁడవురా హా! యెట్టులెట్లౌ తిరా
సుకరాన్నప్రద తల్లిభాగ్యకరుఁడై శోభించు నా తండ్రి వం
శకరుండై వెలుగొందుపట్టి తుదకిచ్చల్దీర్చి పోషింపనా
వికచాబ్జేక్షణ పత్నియుల్లిరని వాగ్వీరప్పుడో దాగ్పఁగన్. 159

కం. అన్నా! కడుఁబిన్నవురా,
యెన్నాతినో కట్టుకొని వహింపుమి సుఖమీ
వెన్నాఁడు లెట్టు తలఁచిన,
నన్నంభిడు వారువలదె యనికొంద లనన్. 160

కం. అన్నియు వినియెన్నికఁ గను,
చున్నమదిం దిన్ననైన యూహా ఘటింపం
గన్నాఁడు పిచ్చయార్యుఁడు,
విన్నారలు వింతపడఁగ విన్నాణముగన్. 161

మ. కలదేనాకిఁక సౌఖ్యకాలమిలపైఁ గాంక్షించి దేనొప్పిన
న్ఫలియింపంజనునే విశేషపదవుల్ ప్రాప్తంబు లేకున్ననీ
లలనారత్నము పిన్నప్రాయమున నేలాపోవునిం గొక్కనే :
చ్చెలి నేఁగూర్చి కొనంగనంగ నపుడు న్సిద్ధించుఁ గష్టంబులే. 162

కం. కనలేదా మజ్జనకుఁడు,
మునుకొసియుఁ బునర్వివాహమును జేసికొనెం
గనెనేయని కొను సుఖమును
దన పేరిట నాపెనిలిపి తరలెనె కాదే? 163

మ. భగవంతుండిఁగ మీఁద 'నీ పిటులదా ర్భాగ్యుండవై యుండఁగా
నగు కాలంబ'న 'నీదుమాటలును లెక్కా? పోర' యంచొందునై
దగఁజూడన్నిగలాగఁగాఁబడెడుఁగా దేవేశు సచ్చాసనం
బగునా? మానవమాత్రునూహలగునా? యత్యాశలవ్వేఁగదా.

ఆ. నాఁటనుండిసాకు వాఁటంబు గానుండ,
వైన మేనయత్తయడలు, గర్భ
దుఃఖమట్టులేఁద దొరనయి యేనుండఁ,
దలఁపవచ్చునొక్కొ తులువ నగుచు. 165

ఉ. వారమితంబుగాఁ గలుగు ప్రాయముఁ గాంచిన దంపతుల్సదా
కూరిమిమించుచుం జెలిమిఁ గూడియొనంగుట చెల్లుఁగాననే
వారుఁబు నర్వివాహముల వారవిశేషముఁ బట్టితిన్ననా
దారులనొప్పఁ బోరదియ ధర్మము బ్రాహ్మణ వైశ్యులందిలన్. 166

ఉ. కానకబుద్ధిగడ్డిఁదినఁ గామరు పెండిలిఁ జేసికొన్నవా
రైనమృతుల్దంగనలు వ్యాకులపీడిత లైకురూపముల్
పూనిచరింతు రెందఱో విభూతులుదోవతు లెచ్చు వెచ్చమా
నేనయ వేత్తలైన నది యెంతు రెయుత్తమ కార్యమంచిలన్. 167

ఆ. అనుచుఁదోఁపనైన ననురాగములురోసె,
నింకఁదోడు వ్యాధి యంకురించె
అస్థిబలపడంగ బుద్ధియుస్థిరపడెఁ,
దగవెఱిఁగెఁ దన పినతండ్రి వలన. 168

కం. తమవారు చేరియొనరిం,
పుమియోపిచ్చయ్య నీవు పుత్రిస్వీకా
రమనుచు బోధించిననా,
భ్రమలను బడకిల్లితుదిని: బాగుగఁదలఁచెన్. 169

ఉ. ఎన్నిపురాణముల్మఱియు నెన్ని కథల్వినినైనఁ బూర్వులం
దెన్నికఁ గన్నవారు పహించుఁపఁగఁగోరినఁ బుత్రిసంపదం
దిన్నని సత్తపంబులును దేవహితంబులుఁ జేసిపుత్రిలం
గన్నటులుండుఁగాని యెటుఁ గానము వ్యాజ్యములాడుదత్తతల్. 170

ఆ. వానిమంత్రములను వర్ణించిచూచిన,
మాఱుముళ్లు వేయు తీరెయంట
అట్టిమాఱుముడుల వ్యర్థపుఁబనిమేలె,
లోభియెఱుఁగుదాని శోభమెఱుఁగు. 171

కం. ఏనికో యే జన్మమునన్,
తానప్పాలఁబడ్డవాఁడు దానిందీర్పం
గానైయీ వేసనఁగొని,
యానగునీ నగులమారి యావియ్యఁదగవే? 172

శా. నాకేపుత్త్రుఁడె సంగనైన దశయున్నంబుట్టి నాపట్టియీ
లోకంబున్విడి యేగనేమిటికి? బాలుండీలి గంబోకటా!
నాకాంతామణియుం బరంబుఁగను నే న్యాయంబు? నాకింకసీ
లోకభ్రాంతులు సెంకఁగానగునె నీలుంజాలు లేకుండఁగన్. 173

శా. పైపైచైచ్చరుజయేసు పట్టఁగనుచు స్పంధంబు లింకుంచికో
లోపంబానుదయాంబికా ధవుని నాలోచింతు ధర్మార్థముల్
ప్రాపౌనాకిఁక ధర్మమే యది మెసం పాదించు సత్క్రీనం
చాపట్టందు విరక్తినూనె మదిలో మార్గంబు పెంపొందఁగాన్. 174

ఆ. అబ్బురంబె? తొలుత నడఁగుచ పైనోర్పు, నంత నాజితేంద్రి యులవిరక్త
లాదవెకొద్రవిట్ప్రినార్వ్యసు రావష్ఠ, లబ్బచట్లు నాలుగాశ్రమములు,

ఆ. ఇఁకనొదవదగినయట్టి కర్మమోక్షమ్మొ, శంకలున్నె? సుదికిబంధులున్నె?
పొంకమొప్పనేక లంకెంబులుండవు, లంకెలుడిగసీసు కింకరుండఁగ.

కం. ఒకనాఁడు రామకృష్ణయ,
సుకుమారునిఁ బిచ్చియాఖ్యుఁ జూడఁగఁ బోఁగా
నకళంకభక్తి నాతఁడు,
ముకుళితకరకమలుఁడగుచు మునుకొని యనియెన్. 177

కం. బాబాయి నన్నుదిద్దితి, సేబాసని లోకులెన్న సిరిధరఁ గలుగుం
గాఁబోలు ననితలంచితి, వాబలమున నేనుగందు నతుయ పదమున్.

కం. నీవెఱుఁగని ధర్మములును, నీవెఱుఁగని కర్మములును నియతములందు
న్నీవెఱుఁగని మర్మములును, లేవనినమ్మ్నదనుమది చలింపదు నాకున్.

చ. ఎవరెవరెవ్విధమో తెలిపి రెంతగనోయిహ సౌఖ్యకామికా
వివరము ముద్దుగాని యఖ వెట్టియె లేని నరుండ నామదిం
దవులు నెయా వికారము నిదానముగా నెద నెంచి కాంచితిం
దివిరిఘటింప ధర్మమును దేవహితంబద గుస్యశంభిడున్. 180

కం. అనవిని పినతండ్రియును, న్వినమెన్నఁడుఁ బెద్దలనఁగ వినవీవనియీ
పనితద్బోధకుభిన్నం,బౌనగూర్పఁదలంచి తెట్టులోనాఁగానే. 18

ఉ. పిచ్చియ రామకృష్ణ యకుఁ బ్రీతిజనింపఁగఁ బల్కునిట్లునే
నిచ్చలుసీసుబోధల వినిర్మలచిత్తుఁడనైన దుఃడఁగా
వచ్చినకష్టము ల్తగిన వన్నియఁగూర్చెను ధర్మనిష్ఠకే
మచ్చునేరు చెప్పవిన మానస మొప్పదు స్థైర్యమేర్పడ౯. 18

కం. వినలేదే యింద్రద్యు, మ్నునిచరితముఁ గీర్తిదేహమునుబొందినయు
ఘనులకు నీడేవుందురు?, తనయాదులిటుద్ధరింత్రె ధర్మమెవరమా

కం. లోకోపకార విషయము, లేకొన్నియొనర్పనైన నెన్నికఁ గాంచు
గాకలెనితిరిగి చావఁగ, నేకోరంబేరుసున్న యొనపురుగునకో. 18

చ. ధనముఘనంబుగానొనర ధర్మమొనర్ప వరంబగుంగదా
మనముస్థిరంబుగాఁ దనర మర్మమెఱుంగ గుణంబగున్నదా
ఘనమగు తెల్వికూడఁదగు కర్మములన్నర వేర్పనొనుదా
జనములలోన నెత్తనొక జన్మమివిట్టులఁ గామిసావృథా. 18

సీ. తగినపాటేలేక ధనమొన గూడెను
దగినపాటవమున ధర్మమొనర
నగునట్లు నీయండఁ దగియుంటిమెల్లక
నవునట్టి కష్టంబు లనుభవించి
వలసిన యొద్దిక ల్కలిగించి కొంటిని
పీడని రోగముం గూడియుంటి
భ్రమలువాసెను దీఱె బాధములవిరక్తి
శక్తివంతంబయి చక్కఁగఁదగు

తే.గీ. నన్నుసృష్టించి నాయీశు వన్నగడనె,
యిన్నియిట్లయ్యె ననురూఢి నున్నవాఁడ
నెన్న నాతని యానకు భిన్నమున్నె?,
నన్నుఁబోనిమ్ము మదినున్న తెన్నుఁబట్టి. 18

కం. అనియిట్లనేక విధముల, మనవులొనర్పఁగ వినియు మాననికడఁకం
గనిపట్టిబాబు వలికెడిఁ, బనియెల్లొనరింతువిట్లు పడియుంటివెనా౯.

కం. మనమునఁదనకుంగలయూ, పనులుఘటింపంబడంగ వ్రాయుదునేవా
నినిఁదగువా రొనరించెద, రనువౌతరుణంబులందు ననిపనిఁబూనెన్.

తే-గీ. తనకుఁదోఁచిన దంతయుఁ దనపితృవ్యు,
నడిగితనకును దోఁపమి నతఁడె చెప్ప
వినియువ్రాసిన మరణశాసనముఁ గనుఁడీ,
పరగునీపుస్తకము తుదిపొరట లందు. 189

ఉ. జ్ఞాతులకీయ మిన్నలము కల్గదటంచువినంగ నౌటనా
నీతముఁబట్టివారుధన నేతలెమైననొసంగెఁ గొంతగాఁ
బ్రీతినిదన్నుఁ జేరితన రీతులకున్వగ పొందినారికా
యాతెగలందఁ జేసియిడె నర్థము వారల కర్థమిద్దగున్. 190

కం. తనవారలందు ముఖ్యము, గననాథలకింకవృద్ధకాండంబునకుం
దనసేవ కావళికినిం,కనుహితులకు వెజ్జులకునుగనుఁగొనియిచ్చెన్.

తే-గీ. పూన్కిగురుని కొనర్చిన పూజఁ గనుఁడీ,
ఒసఁగ్వేదమపురోధకుభూ మివసతిఁగనుఁడి
గోపదేవాలయపు నిత్య దీపవసతి,
గోగణగ్రాస వసతియుఁ గూడఁగనుఁడి. 193

సీ. ఘనపట్టణంబున నొనగూడఁ జేసిన
ధర్మశాలకు నిచ్చెఁ దగినయట్లు
పల్లెటూరికిఁజెల్లు పల్లెకూటపు నిల్లు
చూడవీలటుచేసెఁ గూడునట్లు
వృద్ధనిర్మితము జీర్ణోద్ధారణముసని
యమరఁజేసెను విష్ణునాలయంబు
తాతదండ్రులు పుట్టు తావక లంకత
నందనిర్మించె శివాలయంబు

తే-గీ. పెద్దలేర్పడఁ జేసిన పెద్దచెరువు,
హద్దుముద్దగు మెట్లతో నమరఁజేసె
అరయఁదనయుత్తర క్రియలాబ్దికములు,
జరుగులాగున నన్ని యేర్పఱిచెఁ గనుఁడి. 198

ఉ. పిచ్చయబుద్ధియోగ్యత లభించునె వారికి వీరికూరకే
పెచ్చుగ వాఁగఁ దూఁగెదరు పెద్దలలక్ష్యము చేయఁబోరు తా
మిచ్చకుఁ దోఁచినట్టులతిన నీకొనుచుందురు పిచ్చి వేసముల్
బొచ్చులుబట్టకట్టులును బొట్టులుమార్చుచు వేయుచుండ్రిసీ. 194

ఉ. పెద్దలుతిన్నఁగాఁ దినక పేరిచికూరిచి దాఁచియీయఁగా
నొద్దనదున్న గర్వమున నొద్దికలన్నియు మాసిపోవనా
బుద్ధులు రేఁగ సోమరులు బూతులు వాతఁగ లారుజారులుం
బద్దులువల్కువారు మఘపాయులు జూదరులౌటకానమే. 195

చ. తనకునుదూరు క్రంతకొఱఁ తండగఁ దామెడడోలుఁగట్టకొం
చునుమినుకంగ దూరనగు చొప్పునగూడుట యెట్టులయ్యయో
తనుఁదరియింపఁ జేసికొను దారులెఱుంగక దేశముద్ధరిం
తుననుచు విజ్ఞత్రిగునల దూబరదిండికి బుద్ధిబోద్ధఁ జే 196

ఉ. కూలికిఁ దావిసంబుఁదిన గోరెడిమూర్ఖజనముం బొనర్చుచుం
జాలిమొకించుకేనెఱుఁగఁ జాలనిగుండెలు గల్గియజ్ఞమ
ర్త్యాళిని రేపి తద్ధనము లందుచు హారల విచ్చియేడ్వఁగా
లీలఁగ గాంత్రు పెద్దలను లెక్కనుగంద్రున యంబఁ కేడనో! 197

ఉ. ఎందఱు తిన్న బందుగుల కెందఱికిష్టఁగొఱంత నొందదా
పొందికఁ గన్నభాగ్యమది పూర్వులకీర్తియు మాసిపోవఁగాఁ
బందయియేని పాదములొ పట్టెడికొల్వమరంగ నైననే
చెందుఘనత్వమంటయదె శ్రేష్ఠమునంటె యిదేటి ధర్మమో! 198

ఉ. పాపముఁగూర్చు వృత్తులని ప్రాజ్ఞులుమున్నొనరింప మానిర
ట్లోపనియాపను ప్రకృత ముత్తమజీనన సాధనంబులై
లోపము లేక శోభిలఁగ లోకులు మెచ్చున ముగ్గినారొకో
చూపఁగవారు డాబదియు సుష్టుగఁ గంచెనయం బెటుండునో. 199

కం, ఇటులెటుల నోగడియించిన,
పటుతరధన విభవ మొప్పి ప్రాజ్ఞుల మనికొం
చటనిట నెందఱు లేరిం,
తటిసద్గుణ మబ్బఁగనిరె తగవులిఁకేలా. 200

చ. జగమను నాటకంబిదివి శాలముగాఁదగియుండు నిందులోఁ
నగపడుఁ బెక్కు వేసము లిట్లాడఁగఁ గూడిన యాటలాడునిం
పుగనవియుండు నొండొరులఁ బోలవొకొక్కెడ వైర చిహ్నముల్
తగియుఁగనం బడుం దెలియ దైవవిచిత్రము లిట్టులుండెడిన్. 201

ఆ. నాటకంబునందు నానావిధంబులౌ, పాత్రలుండునట్లు పరగుచుండు
ఎవ్వియెట్టితగునొ యవ్వియట్లయుండు, మాఱ్పబడవనెట్లుతీర్పఁబడిన

కం. ఆడుది మగవాఁడగునే?, ఆడుదిగానగునె పురుషుఁ డావిధమున నే
గాడిద కాకం బగునే?, గాడిదగానగునె కాకి? కావట్లుక దా

ఆ. సజ్జనుండునుండు సరసనే వానికిఁ,
గఠినహృదయుఁడుండుఁ గడువిచిత్ర
మరయఁ బ్రాజ్ఞుఁడుండు నటనెమూఢుఁడునుండు
వెలుగెనంగుఁ దమము వెలయు నటనె. 204

ఆ. మేలొనర్చువారి లీలయొక్కెడనుండఁ, గీడొనర్చువారి గోడునుదగు
పాలొసంగునావు పరమార్తతవహించి, తేలుకుట్టిబాధ చాలఁ బెట్టు.

కం. పిలిచియొసంగెడిదానం, బలరెడినెరదాత తగిన యాతనిఁగన్నం
దలపడియొంటం జొరఁబడి, కలదేదోదాఁగిలించుఁ గాఁచోరుండున్.

కం. శాంతముగాభాషించును, జింతపడుంబరులు బాధఁ జెందఁగసుజనుం
డింతయుజాలిం బొందక, పంతంబునఁగుజనుఁడొరుల బాధించుఁగదా.

ఆ. తనకు లేకయున్నఁ దానేడనో తెచ్చి, పెట్టుసుజనుఁడల్ల పేదలకును
పేదగీదలేదు పెట్టఁడుపోయఁడు, లాగువారినుండి తాఁగుజనుఁడు.

ఆ. తానునొచ్చియైనఁ బూనుఁ బరోపకా,
రమునొకండు తగిన క్రమముగాను
ఎవ్వఁడెంతనొచ్చి యేదెట్లు పోయినఁ
దనసుఖంబె చూచి కొనునొకండు. 209

ఆ. సదయుఁడగుచు నొకఁడు జగదుపకారము,
లరుపబూన వాని సరస జేరి
వేవొమాయమాట లివియవి చెప్పుచు,
మోసపుచ్చు నొక్క దోసకారి. 210

ఆ. పాపమనుచునొక్కఁడాపదకష్టుఁడో, దరకిఁ జేర్చితాఁగృతఘ్నుఁడైయు
వానిమనసునొవ నొనట్టులయ్యెడి, వన్ని చేయుఁగాఱు దున్నపోలె.

మ. తరమాదుష్టుని దౌష్ట్యము ల్సమసిపో దారుల్ఘటింపంగదు
స్తరమాకాముల యీఁకలన్నలుపుఁడో సాధించి శోధింపఁబో
తరమానీతము లన్ని మానిమునుకై తాఁబాపికాఁ గానినం
తరమానారక బాధలొందునపుడా ధారంబొకేడ్పేకదా. 212

కం. ఒకజంతువు వేఱొకదా, నికిశత్రువుగాఁజనించు నియతిని గాఁబో
లకటాయొకమానవునకు, నింకనొక్కఁడుగిట్టకుండు నేమనవచ్చుఁ?

ఆ. భజనచేయునొకఁడు బహుశ్రేష్ఠమదియను
భోజనంబులిడును బూజసేయు
గొప్పదనుచు నొకఁడు చెప్పువేదాంతము,
ఏమి లేదుసర్వ మేకమనును. 214

ఆ. బ్రాహ్మణునకునొసఁగ బహుపుణ్యమనునొక్కఁ,
డదియెపాపమనుచు ననునితరుఁడు,
గుడ్డివాండ్రకీవి దొడ్డకార్యంబన,
నదియెమిగులదోస మనువినఁగనె. 215

ఆ. విగ్రహంబుఁబెట్టి వేడ్కఁ బూజింపఁగా,
మేలటంచు నొకఁడు చాలఁజెప్ప
దానికంటెఁ జెడుగు కానరాదింకొండు,
మానుఁడనుచుఁ జెప్పఁ బూనునొకఁడు. 216

కం. అతిశయమేదియొతనకు, న్నతపదవినొసంగెననుచు నమ్ముచుఁదానే
యితరులమేల్మి గణింపమి, జతపడ్డంబొందకున్నె శాశ్వతహానిన్.

ఉ. ఏదియొమేల్మిఁజెందియిల నేర్పడనైనదొ కొక్కవస్తువా
మాదిరిసావకాశముగ మానసమందుఁ దలంచి చూడనే
ప్రోదిగనెల్లఁ దేటపడి పూసలుగ్రుచ్చిన యట్టులొప్పెడిం
గాదనిమెల్లరన్నిగులఁ గామదిఁ గోరుట తప్పుకాదొకో. 218

ఆ. మల్లెపూవుతనదు మహనీయ తగణించి,
మొగిరిపడినఁ గాంచి పొగరుడు పరె?

ముక్కుతక్కఁ దనకు దిక్కెవ్వరున్నారు,
మెచ్చువారుఁ బరువు నిచ్చువారు? 219

ఆ. పంచదార తనదు మంచిని మదినెంచు,
కొంచునతిశయింపఁ గాంచునెవఁడు?
నోటఁగాక తనదు పాటింక నెటనున్నఁ
గడిగితుడిచి విడువఁ గడఁగరొక్కొ? 220

ఆ. శొంఠి మెచ్చు మందుఁ జొచ్చు నప్పుడె జేసి,
నంచుగర్వపడఁగ మంచిదగునె?
అరయువారె తన్ను నారోగ్య వంతులు?,
గూటఁబాలనైతు కేటికనుచు. 221

ఉ. ఎంతయొ గౌరవంబుగల యిట్టివెయిట్టులఁ జెప్పనయ్యెఁదా
మింతటి మేల్మిగాకయొక యించుకయేదొక నంగనైనఁ దీ
మంతులమంచుఁ బొంగితమ మాటయె పాటికి నెక్కఁగోరఁగా
వింతురుహేళనం బొరులు వింతగఁగాంతురు ప్రక్కవారొగిన్. 222

కం. సంపదలను నవిజగమునఁ, బెంపుగఁగల వొకనికొకటి పేరెక్కంగా
నింపుగనొకరొక్కరిఁగా, వింపఁగమర్యాదఁదాము నెసఁగుదురుగదా.

ఆ. ఒరునికిచ్చుఁ బరువుపరు వెఱింగిన వాఁడు,
తనను బరువుచేసి కొనునధముఁడు
పరులకిట్టులేరు పడఁజెప్పుదురెతాము,
కన్నుగానరకట గర్వమునను. 224

కం. మఱియేదోసం పదతగ, మఱపించును ధర్మములనుమద మెక్కించు
న్నరి; యదిచదువే యైనం, బొరపడితిమనస్సహించె? పొగరనికొనరే?

ఆ. తప్పులెన్నియైనఁ దామొనరింతురే,
చదివికొన్నవారు! చదువదగునె?
చదువునయముతప్ప నొదవించునే? యద్ది,
చదువుతీర్పె? కాదు, వదరునేర్పె. 226

కం. జనుని గుణంబును బట్టియొ,
ఘనమగు సంపదయును గొఱ గానిదయయ్యెం

గనుఁగొన ననువొనరఁగ నగు,
మనుజున కెన్నంగ గానము మంచిదయునసే. 227

కం. గుణసంపద యొక్కటియే, గణనీయము కానవద్ది కలవాఁడిలలోఁ
మణివలె రంజిలు లేమిఁ, దృణముగ లెక్కింపఁబడును ధీమంతుల చేఁ.

ఆ. గుణమొకండు మంచికుదిరికఁ జిక్కించుఁ, దెలుపుధర్మమెల్లఁ దేటగనదె
కానవచ్చునపుడు కలయర్థంబెల్ల, నట్టివానియుక్తి యగును సూక్తి.

ఆ. జగమునందుఁ దెలియఁ దగువిషయము లెల్ల,
నున్న నేయ దుండు నన్నెగాను
ఎంతటోయ మర్త్య రెన్నెన్ని యోయవ్వి,
యన్నికూడ నెన్న నవసరముతె. 230

ఆ. మతములనుచు బోధ హితముగఁ జేసెద
రెలమిఁ జాలమంది పలుదెఱఁగుల
తనవిహితమతంబుఁ దామెచ్చికోవచ్చు,
తగదునింద పరమతమునుగూర్చి. 231

ఆ. ఎంచిచెప్పు సురుతరించు మార్గములను,
అన్నిమంచి వెయుగు నారయంగ
తానుజెప్పునదియె తగునని యనవచ్చుఁ,
బరులదధమ మనుచుఁ బలుకరాదు. 232

ఆ. జగమునకగు మేళ్లుచాల విధంబులు,
అన్ని పొగడఁబడఁగ ననువులగును
తా మొనర్చుమేల సామాన్య మన్నను,
హీనమనఁగఁదగునె యితరకృతము, 233

సీ. ఘనులుగేస్తులు నన్నుఁ బనివడి కనవచ్చి
తారూను దేశోప కారమునకు
నీవైశ్యు లేమైన నిత్తు రేయని పల్కి
యాస లేమి నెఱింగి రోసమునను
కోమటు త్తెలివిలోఁ గొఱవడి యుంటుట
ధనమిట్టి వ్యర్థపుఁ బనులకిత్తు

రల్లపిచ్చుకగూడు లాయూర్లఁ గట్టించ
మూడునాళ్లకె యవి పాడగుఁగద

తే-గీ. అనుచు నేమేమొ పలుకుచూ ఘనులు సనిరి,
వారిమాటలు సరసము ల్వారికగును
కానినాకీ జగన్నాటకమ్ము జ్ఞప్తిఁ,
దగిలెవినఁగానె మిక్కిలి నగవు వచ్చె. 234

చ. వెనుకటి వారి ధర్మములు వేడ్కనొనర్చెను బిచ్చయాఖ్యుఁడీ
పనులిపుడుండు వారలకు బాగుగనుండ ప్రచారి ధర్మముల్
మనమున నెంచిచూడనొక మాదిరి శ్రేష్ఠము లేయనంగ సా
జనులకు నవ్వి యువ్వియు నిజంబుగనుండవలెంగదా సదా. 235

తే-గీ. కాఁడుపిచ్చయ్య యీకాల గతులవాఁడు
చిత్రపటమైన లేదు విచిత్రమిదియె
ఎవ్వరెటులనో దాఁకెనీ పుట్టువేళ,
కోటితెలిసిన వారలీ సూటిఁగనుఁడి. 236

తే-గీ. మహిని శ్రీమన్మథాషాఢ బహుళమందు,
ద్వాదశీ శుక్రవారాంత యామమందు
మృగశిరోంతిమ పాదపు మిథునమందు,
శన్యుపస్సునఁ బిచ్చయ్య జననమయ్యె. 237

కం: తనువున గురుబుధచంద్రులు, ధనమునరవి మూట శుక్ర ధరణీజ శిఖుల్
శనిబుద్ధిని దగ భాగ్యం,బున ఘ శిమిగు నొక్క యేను భూసుతునిదశేఁ.

కం. హోరాలగ్నము మిథునమె, యూరూశంబడి యొసగసిబాలిడియునదే
వేత్తేమి లెక్కచిక్కదు, మూఱుపొంకించుకయు లేదు మాటలసుగలముల్

కం. గురుఁడస్తంగతుఁడయ్యెను, వరుసగఁ గేంద్రద్వయాధిపతియైయుంశం
బరిదె నెలవరిదెక్కైకొని, మఱిమఱి చెడుఁనాదినుసత మాంరకుడాయెః

తే-గీ. భృగుకు పాపద్వయముఁ గూడి వలనైశత్రు,
నింటనిట్టుల గురుశుక్రు లిరుగురుఁ జెడ
రాహువుం జెడ బుధ శనిరక్షణమున,
సంతమాత్రము జీవింప నయ్యెఁగాదె. 241

ఆ. కలిగెమాతృకారకత్వంబు భృగునికి,
జనకునింట రాహు వొనరెఁ గుజుఁడు
సరిగనుభయులకును సంబాధ పడనాట,
రాహు వాయెను భయ దాహకుండు. 242

కం. గురువీక్షణమునఁ బుత్త్రుఁడు, పరగెగురుండ స్తమింప భాస్కరజుండున్
సరిగాసుతునిలు సేరఁగ, ధరనిలువఁగవీలు లేమిఁ దరలె న్వడిగన్.

కం. కవికుజులు నీచతుల్యులు, తవిలిరి ఫణిశిఖులిరుండ స్థానాధిపుఁడౌ
దివిజగురుఁడ స్తమించెను, రవిజుడు స్థానమునుజూచు రమణి బ్రదుకునే?

తే-గీ. అలకుటుంబాధిపతి దాని వ్యయమునఁ బడె
రవియుటం జేరెఁ జూచుఁగా రవిజుఁడదియు
పాపకర్తరి యననైన లోపముఁగనె,
నెట్టుసాఁగుఁ గుటుంబంబు మట్టుపడక? 245

ఆ. అనుజునింటనున్న దనుజగురుని మేల్మి, దత్తుఁ జేసియొక్క తమ్మునిచె
రవిన్యయానఁ దక్కురక్కసులట నున్కి, మిగులు లేమి కలిగె దగునె కాదె?

తే-గీ. మిథునలగ్నాన స్వస్థుఁడై బుధుఁ డెసంగ,
ఎట్టులైనను గురువున్న యట్టులమర
భానుమూర్తియు వాక్కునఁ బరగఁగాఁడె,
ధర్మవేదియు వేదాంత మర్మవేది? 247

కం. ఒదవెఁగా హాళి యోగము,
పదునెనిమిది యేడులైన భాగ్యము జయముం
జమువును భోగముఁ గలుగుం,
గుదిరెడి సద్యశ మటంచుఁ గోవిదు లనరే? 248

కం. వరనాళ యోగ మొనరెను,
గురువశమున నించుకంత కొఱఁతై ననుదా
గురుహితుఁడును సత్కార్యా,
చరణధురీణుండుఁ గీర్తి సంయుతుఁడు నగున్. 249

తే-గీ. పరగు మృగయోగ మెంతయో పటిమఁ గలిగి,
కర్ణుఁ బోలిన దాతయౌఁ గాదె దాన?

మఱిసుయోధనుఁడై నభిమానియగును,
అగు ధనాఢ్యుండు చెప్పినట్లయ్యె నన్ని. 250

ఆ. అలసులాభయోగ మమరెనే ధనములు,
ఖ్యాతికలుగు ననెద రన్నదయ్యె
యూపయోగ మొప్పె దాపుగా నన్నంత,
వితరణంబుఁగీర్తి వెలయనయ్యె. 251

తే-గీ. చాలమందికిఁ దెలియని గోలయిదని,
దీనినింతట సరిపెట్టి పైనఁగడన
నైనవిషయంబు మారుపు దానఁబుట్టి,
నడచినట్టి క్రమంబు నేర్పడవచింతు. 252

తే-గీ. పరగనానంద ఫాల్గున బహుళపంచ,
మినిలిఖించెను మరణశాసన మతండు
అద్దిమెవరును గనకుండ హద్దొనర్చి,
యుంచఁబడియె రిజిస్ట్రారునొద్దవిధిగ. 253

కం. అలరాక్షస నైశాఖపుఁ దొలియష్టమిమేనువిడిచి తోషముతోఁ దాన్
బలిమిగలకీర్తిదేహము, వెలయన్ధరియించినిలిచె పిచ్చయధరణిన్.

సీ. తనయిచ్చ వచ్చిన ధర్మకార్యము లన్ని
కావింపఁగానధి కారమిచ్చి
యేవురనియమించె నీపులేమాత్రమో
కలవారు బాధ్యత ల్కలిగినారు
తనపినతండ్రులు ఘనులు విధాయకు
లనినమ్మి స్వాతంత్ర్య మును నొసంగె
పెద్దతాతలయొక్క పెద్దరుమారుల
నిద్దఱిం జేరిచె నిష్టముగను

తే-గీ. కనఁగనగ్రాంగి జనకుండు తనదు మేన,
యత్తకునుభర్త యామాను నందఁగా నర్చి
వీరలందఱు నొనగూడి విహితముగను,
జేయకుండురె నమలని చేసెను మహా. 254

ఉ. కానిమహాపాపకారకపుఁ గార్యములందును విఘ్నహేతువు
ల్కానఁగనౌ విధాయకపుఁ గర్మముఁబట్టి ఘటించి యుండునా
జ్ఞానలలక్ష్మి కాంతయకుఁ గాలముతీఱఁగ నల్లమాసమం
దేసిటలాత్ముఁ గొల్వఁజనె నేమననంతయు మూలఁబట్టెఁగా 256

చ. కలిగెను రామకృష్ణయకుఁ గాశికి నేగుటయట్టి యప్పుడే
తలఁపులెవెట్టు లున్ననల దారినిఁద్రొక్కిన వారెలేరయో
నెలలటరెండు వోనతఁడు నెమ్మదిగా నిలు సేరి కాదెమున్
వెలసినశాసనం బపుడు వెల్లడిచేసె యథాక్రమంబుగన్. 257

కం. వీరును వారును గైకొని, పోరిమిఁగాపీలుకొంత యోజించిరి తా
మేరీతినైన జేయఁగ, మాఱునొయదియనుచుగానిమమతలెయుడిగన్

చ. మిగిలిన నల్వురొక్కయెడ మేళనమాటయె లేద దేలనాఁ
బగతగు నన్నదమ్ములకుఁ బల్కులెలేవిఁక నున్నవారిలో
నొగిఁబరదేశ యాఖ్యుఁడు సమున్నత శాంతగుణుండు చింతయుం
దగుఁగద యెట్లుపూనుఁబనిఁ దాఁబగఁదీర్పఁగలాఁడె వారికిన్? 259

కం. ఇఁకనున్న సుబ్బరావొకఁ, డకటాయాయన్నదమ్ములందుసలుగుచుం
దికమకలుపడియెనైనది, యొకపనియున్లేకపోయె నూరవినంగన్.260

సీ. తమ్మనపిచ్చయ్య ధర్మశాసనమంట
పనియయ్యె నాయని యనెడివారు
అన్నదమ్ములకుఁ బోరాటంబు రెట్టింప
నొనగూడె నిదియని యనెడివారు
వీరొ వారొ తగ్గి వేఱొక్క రున్ననే
యగునేమొ పనియని యనెడివారు
అనుభవించెడివారి దైనభాగ్యముఁ బట్టి
పనులు జరుగుసంచు ననెడివారు

తే_గీ. వితరణంబుఁజూపి యతఁడుపుణ్యమునొందెఁ,
బనులొనర్చి యందు ఫలమొరులకుఁ
బ్రాప్తమున్నఁగాని ఫలియించు నెట్లని,
యనెడివారుఁ బ్రబలి రాడనాడ. 261

తే-గీ. ఇంకమిగిలిన నలుగురు నెవరినయినఁ,
దగినయాతని జతఁగూడి తగువిధమునఁ
బనులునెరవేర్చు టుత్తమ పద్ధతియని,
తలఁచియన్వేషణమున కుఁదలపడంగ. 262

కం. అలరెడి యాయుద్యోగ, స్థలనచుగన్నాకు నివ్వి దూష్యములుగదా
మెలఁగఁగ రాదిత రార్థం, బులననుటన్యాదిపొందునిసఁగమికలిగెఁ.

కం. పనిమాని యర్థవేతన, మునుబొందెడివారినటుగ మునుపేమాశో
త్కినిదారవాసిమిగిలతి, మనిచెప్పక యున్కివారియాసయునుడిగెఁ.

ఆ. న్యాయవాదులుం ద్రుపాయుంబుగా నాఁడిఁ,
గోరికొంద మనుచుఁ జేరనరుగ
నూటికెంతసేవో చేటుచెప్పని మాట,
వినమట ననెయ్యల్లెట్టికేత. 265

తే-గీ. వర్తకులలోన మేటులు నన్న వాసు,
లున్నవారుండ్రు వాకేల యొప్పరన్న
తీరికూర్చుండి తమ్మన వారిపేరఁ,
బాటువడలాభ మున్నెనా భ్రాంతి యుడిగె. 266

తే-గీ. దేశలాభమపేక్షించి తిప్పరుదూమను,
వారలున్నారు గాని యాతీరువేలు
ఇట్టివ్యయములు వారికి గిట్టనట్టి,
పొత్తుమనకెట్టు నాఁగనా యెత్తుఁదప్పె. 267

కం. పెద్దలుగడించి సదితిని, బొద్దుగమేనులను బెనుచు పూన్కికలాగిం
దద్దయుఁ బ్రీతింగోరఁగ, మొద్దుపనియిదేలయనుచుమూల్గనదాడిగెఁ.

కం. అదికాదిది యిదికాదది,
యదియిదియుం గాదటనుచు నట్టిట్టు చనుచున్
మొదలం గోరుచు భ్రాంతులు,
వదలుచుఁ దుదకిట్టుమాడఁ బదినెలలాయెన్. 169

సీ. పదినెలలాయెనే పనియేమి జరుగదే
లిమిటేష నేటికి లేదనెదరు
పనిచేయనప్పుడు పనిఁబూని యత్నింప
జ్ఞాతులకదియేల కాదనెదరు
పనిఁబూన నెట్లగుఁ బబ్లికు ప్రాపర్టి
హక్కుందఱికిఁగల దనియ నెదరు
గుమాలె కాకున్నను స్కూలులో రీడింగు
రూములో కల్పింపనేమనెదరు

తే.గీ. చేరియందఱు మీటింగు చేసి యల్ల,
నలుగురికినీఁగ నోటీసు బలమ నెదరు
తోఁచినట్లెల్ల మూలల దూరియిట్లు,
వాగసాఁగిరనావు కుల్బ్యాగ దనుచు. 270

తే.గీ. ఎట్టులెట్టులనోకాల మిట్టులఁ జన,
నెన్నఁడును మున్ను వారినే నెఱుఁగకున్న
అట్టుల నెనన్ను మున్ను వారరయ కున్న,
నేగుదెంచిరి తత్పురోహిత యుతులయి. 271

ఆ. ఇందు నేరొ నన్ను నెఱుఁగుట చేవారి,
తోడఁ జెప్పి వారిఁ దోడఁ గొనుచు
వచ్చియుందురనియు వచ్చినవిషయంబు,
విన్నఁ జూతమనుచు మిన్నకున్న. 272

కం, వచ్చిన కార్యముఁ జెప్పిరి, సచ్చరితము వింటిమిగుల సంతసమాయెన్
మెచ్చుకొనిరి నను నేము, న్నిచ్చగ్గుడిఁగట్టఁ జేసి యెసఁగితి ననుచున్.

తే.గీ. అంతవారును మొదలిడి యట్టులిట్లు,
లేమొవివరించి తమకున్న యిచ్ఛఁ దెలుప
యోగమును బట్టి నాకది యొప్పికొనఁగఁ,
బుట్టనయ్యెను బుద్ధియే నిట్టులంటి. 274

ఆ, పరుల దానమెవఁడు పరిపాలనము చేసి, పరగఁ జేయు దాని ఫలిత మెన్నఁ
దానొనర్చినట్టి దానికి రెట్టియం, చనిరి గాదె బుధులు ఘనమిదగును.

కం. అలపరుల శక్తిహీనులు, నెలఁతలుగా వారివారి నియమితులేకా
వలయున్నయిత ధార్మికులకు, వలచియెవండైనఁ జేయ వచ్చుంగాదే?

ఆ. అతఁడు చెప్పిపోయె నర్థమందించుచుఁ, జెప్పినట్లొనర్చి మెప్పుఁగనుట
కూడఁగానిపనియె పాడుసోమరితన, మేమిచేయును తసహింతమంటి.

సీ. విన్నాఁడ వారన నన్నాఁడ నేసిట్లు
కన్నాఁడ మరునాఁడు కలపనులను
కానఁగాన విభయ మూనఁగాఁ జేసిన
నైనఁగార్యంబుపై నాస్థనుంటి
ఉన్నవన్నియుఁ జేర్చి యన్నియెన్నిక చేసి
కొన్నియున్నారికిఁ గొననొసంగి
తక్కినవన్నియు నొక్కమ్మనకునమ్మి
చక్కఁగా ద్రవ్యమ్ము జతపఱిపుఁగ

తే-గీ. తారసిల్లె దురాశల వారిభ్రిమలు,
సోదరులద్వంద్వ యుద్ధపుఁ జోద్యములును
మాకునాప్తుల వ్యాధుల వ్యాకులములు,
ఎట్లులెవియైనఁ గార్యంబు నెట్టఁబడియె. 278

కం. నళదేవీనవరాత్రుల, కలపనులన్నియునుబూర్తి యైనందునఁబ
ద్దుల లెక్కను నవమినివా,రలకాఁగొక్కములనిచ్చు ప్రకరణమాయె

సీ. నళమహాశివరాత్రి నాఁటిపూర్వసు దిన
మందుఁ బిచ్చయ గురుసర్భసంబు
చెప్పిన చొప్పున మెప్పుగాఁ జేయించి
యానాఁడె బందరు నందలిదగు
ధర్మసత్రమ్ము మొదలగునటు లొనర్చి
సాయము వలయును పాయమునకు
రామకృష్ణయ్యగో రహిమీఱ నేఁజెప్పి
యాతఁడంతకు మున్నె నీతముగను

ఆ. ద్వాదశీవ్రతంబు బ్రాహ్మణభోజనం,
బులునుజరుపు సత్రమును వదలియుఁ

దానుగూడ వాని దీననే చేయింప,
నూనుమంటి నతఁడు నొప్పుకొనియె. 280

కం. గురుఁడివ్వటూరి కులజుఁడు, వరమతి వేంకటశివయ్య పదిదినములకున్
జర్గి పెఁబురశ్చరణంబును, నిరతమవిచ్ఛిన్న మదయి నెగడుత మనుచున్.

తే-గీ. అంత మొదలిడి యాఘాల్గు నాంతమువఱ,
కొప్పికొని రామ కృష్ణయ్య యుత్సహించి
తనదుగృహమున జరిగిన ఘనవివాహ,
మునకు బ్రాహ్మణ భోజనములనిడెనట. 282

కం. వారిపను లూర కేనపు, డోరుపుగను నేరుపుగను నొగిఁదీరుపుగా
నేరున్న లేకయున్నను, దారికిఁ దెచ్చినవిధంబుఁ దాఁగ నెఁగానన్.

ఉ. నన్నును రామకృష్ణయ మనంబున నెక్కొను ప్రీతికల్మిచే
తన్నిరతంబు వీడక ముదంబున మాయిలు సేరవచ్చియు
చ్చన్ననుగాన వచ్చుబుధ సంతతిమేటి గృహస్థ సంఘముం
గన్నకొలంది మీఱునగు కాంక్షఘటించెను మైత్రినెమ్మదిన్. 284

సీ. ఒకమాఱు రాఁగాంచు సకలశాస్త్రజ్ఞుల
వేదాంతవేత్తల వేదవిదుల
ఒకమాఱు రాఁగాంచు నున్నతోద్యోగస్థు
లందు వేత్యోత్తగ లందుఘనుల
ఒకమాఱు రాఁగాంచు నకలంకుశా న్యాయ
వాదులబహుకళా వేదులనొగి
ఒకమాఱు రాఁగాంచు నుర్వీశ బాంధవ
ప్రతతివణిగ్వర వితతినర్లు

ఆ. అర్థలాభమంద ననువారసి యెఱుంగ,
జాతకములు సూప సన్ముహూర్త
ముల నెఱుంగ గ్రంథముల దిద్దఁ జేసికోఁ,
దగవుతీర్పులందఁ దమినిటఁ దగ. 285

క. ఆపదకు నడ్డురమ్మని, మాపూనిన వ్యాధిమాన్ప మందిమ్మనుచున్
దోపనినయ సందేహము, మాపుమనుచు నడుగవచ్చుమనుజవరేణ్యుల్

ఆ. రాజకీయభాష రహిఁ బొరసి హిందీ,
సంస్కృతాంధ్రములను జదువువారి
అనువుఁ దెలిపి బహువిధావధానములను,
జేయ నేర్పు మనుచుఁ జేరువారు. 287

ఆ. అరయవివిధ సభలనధ్యక్షతలు పూని,
బలువిశేషముల నుపన్యసించ
రమ్మటనుచుఁ గోర రహి వచ్చువారును,
గృహముఁ జేర రామకృష్ణయకును. 288

కం. వీలెటులనో కుదిరించికొని, యీలాగేర్పడిన పనుల సన్నిటిఁ జేయం
జాలుచుఁ దూలనివిసువని, నాలతుఁ ణామున్గ్రహించి ననుగుటి నిలిపెన్.

ఉ. తమ్మునరామకృష్ణయకు ధర్మవిధిజ్ఞత జాగరూకతన్
సొమ్ముగడించు నేర్పునను జొక్కపునిక్కపు లెక్క తీర్పునన్
సమ్మతిచిక్కఁ బ్రాణమును నైతమొసంగ విరోధమేర్పడన్.
దమ్ముఁడుదూరిగా నెగురఁ దోలఁగ నెవ్వఁడుసాటియుద్ధరన్. 290

కం. కనితిరిబాతక మితనిది, పనివడి యేఁ జెప్పఁగొన్ని ఫలములు వినఁగా
నోనరెంగద తెలిసితిరే, ఘనుఁడీతండగును మఱియుఁ గలవుకొంతలులున్

ఉ. ఇంతఘనుండితండయి వహించిన పూర్వపుఁ గర్మబాధచే
సుంతయు నెంచికొఁ దగని స్వాంతజనంబుల భీతిఁ జెందని
చింతను బొందుచుండి తన చిత్తపుదార్ఢ్యము సాయుగ నైననా
చెంత నెసంగి హార్షమును జెందుచునుండెఁ దలంచ నెమ్మదిన్. 292

కం. ఇదియది చెప్పుచు ననుదిన,
సదనమునకుఁ గొనుచుఁ బోయి సౌజన్యంబున్
విదితంబుఁ జేయ నుభయుల,
కెదలేకంబయ్యె సఖ్య మేర్పాటయ్యెన్. 293

చ. ఇదియిటు లుండఁ బూర్వమున నేనవిచారణ నుంచుకట్టుసం
దోదవిన నిర్దయాళువుల యుద్ధతినన్నుపడాక్రమించియా
పదమునుపంగ నయ్యె సులభంబుగఁ జెప్పరిలంగ రాము నేఁ
గుదిరిక చెప్పమానసము గోడదవింపఁగ నుంటినయ్యెడన్. 294

సీ. ఒకప్లీడరున్మిత్రుఁ డొక్కఁడు కోరికో
వడ్డికిచ్చు తనదు వరహింతుఁగని
అప్పీయనొప్పించి యాస్తికుమవకయి
యమ్మినట్టుల వ్రాయు నటులమర్చి
యిందఱుఁగూడి మాయిలు సేరి యేమొకో
మాయమాటలుసెప్పి వ్రాయనైన
తప్పువ్రాతలు వ్రాసి చొప్పించి నన్నందు
నెవరిదారుల వార లేగిరంత

తే-గీ. వేలునాల్గాయె నాయప్పు వృద్ధినొంది,
మొగముతప్పించెఁ బ్లీడరు తగవుమాలి
యప్పుకొన్నాఁడు డాగె నాయప్పులతఁడు,
ఆస్తికొనిద్రవ్య మిమ్మంచు నడిగెనన్ను. 295

కం. పసువరయఁడె మాటాడెడి,
తరబడి యరయండె యంత దయమాలినవాఁ
డొరుఁడున్నె యేమెఱుంగని,
సరిక్రొత్తగఁ బనులొనర్చె సాహసియగుచున్. 296

కం. అరగానె కాని యితరం, బరయని వానికిని దెలియ నగు నేపరువున్
మరియావశునత యోగ్యత, సరసతసుగుణతయుఁగీర్తిసంపన్నతయున్

ఆ. అట్టితగనిపొత్తు నట్లప్పుకలిగించు, పూర్వకర్మఫలముఁ బులిమి బుచ్చి
పరినేమియన్న నేమగు ననికొని, పీలరయుచునున్న వేళయందు.298

తే-గీ. రామకృష్ణయ్య యాయాస్తి క్రయ మొనర్చి,
సొమ్మొసంగెను బ్రాణము లొసెమ్మసిల్లి
తెప్పరిల్లిన యట్లయ్యెఁ జెప్ప నేమి?,
జన్మముండంగ మఱతునే సాయమద్ది, 299

కం. అదికారణముగ నేనా, సదయునకత్యాప్తబంధు సామ్యంబుగనై
యొదవినకార్యములొనరుప, గుదిరితినిదితగు నెకాదెగుణగణనమునన్

ఆ. అతఁడుకూడ సుగుణయుతుఁ డౌటనామాట,
విశ్వసింపఁ జొచ్చె విహితమదని
మాకునున్న యైకమత్యముం దెలియనే,
పనులుఁగూడ నేరు పడియె నిపుడె. 301

కం. తద్దాత్రిమ కృష్ణయాంబిక, భద్రాంబదివంబుఁ జేరుప ట్టొనరగృహ
చ్ఛిద్రములెన్ని కొనకని, ర్ణిద్రతఁగర్మమునననుజులు నెరవేర్చిరొగిన్.

ఆ. రామకృష్ణయార్య రమణిసోదరి బిడ్డఁ,
బిన్ననాఁటనుండి పెనుప నగుట
మోహపుత్రినాఁగ ముద్దుగా నేర్పడ్డ,
పట్టిపెండ్లి చేయఁ బడియె నపుడు. 303

తే.గీ. ఎంతకాలంబుఁ బట్టెనో యేమొ పడ్డ,
నైరమ్ములుతోఁటి బందుగు ల్వైరనైరి
అద్భుతంబుగ యత్నంబు లన్ని సాఁగె,
గొప్ప వైభవ మగునంచుఁ జెప్పికోఁగ. 304

ఆ. అట్టిపట్టునందున శుచివార్త వినంగఁ,
బడియెనతని హృదయ పటిమ మెన్నఁ
బడఁగనయ్యె హితుల ప్రాపండఁగాఁ గొని,
సర్వమెచ్చరికగ నిర్వహించె. 305

చ. వరునకుఁ గట్నమింతయని వారునుగన్నియ సొమ్ముచీరలుం
దలఁచుగఁ జెప్పికోఁబడు విధంబిటనొప్పక వారియిష్టముల్
పరగెడిరీతిఁ జేసికొను శక్తి నెసంగెను గార్యమెల్లని
బ్బరముగ నెంతయారసిన భావములొ స్తుత మీఱియొప్పఁగన్. 306

కం. పొరబాటుగ నిసుమంతయు, విరజిమ్మాబడఁగ లేదు వేరువిధముగా
హరిఁబుంప లేదుమాలఁదును, తెరబడిపణ్ణగపవళి మొ తత్కార్యమునన్.

సీ. సుముహూర్తము మొదలు క్రమముగా నొకనెల
దినములయ్యును బెండ్లి ఘనముగాను
ప్రతిదినంబు సహస్ర బంధుమిత్రజన
సంఘంబు దీనాళి సాపడిరోగి
తగువారికిని వేలు తక్కువారికి నూళ్లు
పదులుకొందఱికిని బంచఁబడెను
పట్టుపుట్టంబులుఁ గట్టుబట్టలు లెక్క
పెట్టంబడక పంచి పెట్టఁబడెను

ఆ-వె. పండితులకు వారి పాండిత్యముం బట్టి,
తరగతులుగనీవి పరగె నౌర
మెడనుజందెమున్న మెడఁజిక్కు రూపాయ,
యెల్ల వారలకును గొల్లగాను. 308

కం. కడుబీదవైశ్యులఁటతను, నడుగరఁటవివాహమాగునఁటలేమిడిసం
చిడ నెంచి యర్థశతమును, వడిఁగొనితద్గృహముఁజేరి వారికినిచ్చెన్.

చ. ఎవరు నెఱుఁగకుండునటు లిచ్చెడి యీవియె శ్రేష్ఠమంచుఁదా
నెవరనవిన్నవాఁడొకడు నిచ్చనదేపొనరించు మెచ్చుగా
నవియివిచేసి డాబునకు నందఱెఱుంగు బడాయి కొప్పుకోఁ
దిపురఁడు సర్వముంగనెడి దేవుఁడటంచొకటే తలంచుటన్. 310

కం. మెరమెచ్చుల దానముకొం, దఱపేక్షించెదరుఫలము తగ్గియెచిక్కు—
న్నెరదాత గుప్తదానమె, వరమనియొసరించుఫలము వారికిఁగాంచున్.

చ. మురుగుల జోడులుంగ్రములు ముద్దుగుకంటెలు వింతచీరెలుం
బరగెడి కంఠువాల్సరిగ పట్టుదుకూలము లద్దకంబులన్
మెఱసెడి పంచెలున్మఱియు మేటిబనారసు పట్టుపుట్టముల్
కరమనురక్తినిచ్చెహిత కాండమఖండ ముదంబుఁజెందఁగన్. 312

సీ. అలలింగ మూర్తుల నారాధ్యుల కొసంగఁ
కృష్ణవిగ్రహములు వైష్ణవులకు
ఆర్యులకుత్తర యజ్ఞోపవీతము
లార్యులకును జప మాలికలును
విజ్ఞులకును దగు విగ్రహరాజము
లాకంతుకగలారికి గంగచెంబు
లనుసరించిన వారి కడిగిన వస్తువు
లొసఁగినవస్త్రములును దక్షిణలును

తే.గీ. చేర్చియీయఁగఁ గన్నారు చెప్పికొనిరి,
వితరణంబిట్లు మూర్తీభ వించెననుచు
పార్వతీదేవి పెండ్లినాఁ పావనసభ,
సైదరాతుర్లిలఁ జదివి నదె పోలఁగాను. 313

కం. ఊరేగినఘనా పటులా, తిరాత క్షేత్ర బయలు దేరెడిచోద్యం
బారమణీయ విలాసము, లేరేర్కొఁగఁ జేసినెడఁ దగుప్రీతిగా. 314

ఆ. అలచతుర్థులందు నన్ని తెగలవారి, కిడిమొభోజనంబు లెచ్చరికగ
అంగహీనులకును కావలికిచ్చెను, దండివస్త్రములును దంపులములు.

కం. ఆదాన మానిదానము,
మోదముతోఁ బనులొనర్ప ముందుదు ముకుటల్
లేదన కిచ్చుట కనఁగాఁ,
గాదేయిచ్చెరుపు ప్రకృత ఘనమనుజు లరుగా?. 316

తే.గీ. ఏమికర్మమొ తమ్మిన రామకృష్ణ,
యకునుబలె పిచ్చిపుట్టిన దంటయింటి
సొమ్ముగిమ్మును బారాగఁ జూరఁబుచ్చి,
యిచ్చెనని పెద్దలేయనఁ జొచ్చిరంట. 317

తే.గీ. సరసులిదికని పిచ్చయ్య సద్గతికిని,
హేతుభూతండ యగునని మెచ్చికొనిరి
బంధుగులు పండితులు హితుల్ భట్టులెల్ల,
పొగడఁదొడఁగిరి యాతని పుణ్యమేమొ. 318

కం. వితరణము కవితగానము, నతిశూరత నేర్చికొనఁగ నలవడ వరయన్
జతపడు పూర్వపుసుకృతము, కతన నైన సద్గికములుగాఁ దగియలరున్.

ఆ. సిరివారిఁ జేరి వేసరి నేర్చికో, నెరువు పెట్టినట్టె మెఱయుఁగాక
అవ్వి నైజములయి యమరిన నరులట్టు, లలరఁ జాల రెట్టిబలములున్న.

ఆ. తెల్లవాఱ లేచి తెలివికొలఁది నార్జ, న మొనర్చి మిగుల సొమ్ముఁ గూర్చి
తానుదినక యద్ది యేనికిం బెట్టక, యుండువాఁడు లోకండు మొండివాఁడు.

ఆ. తెల్లవాఱ లేచి తెలివిచేఁగను ధర్మ, నిష్ఠఁ బూని తగు ప్రతిష్ఠనూని[దు
తాఁదరించి యొరులఁదరియింపఁ జేయుచు, నుండువాఁడు లోకమందు దండివాఁ

ఆ. ధనముఁ గూర్పవచ్చు ఘనముగా దానితోఁ,
మదముగూడ వచ్చు మైకమెచ్చు
అమరవలయుఁ గాదె నైహికాముష్మిక,
సుఖముఁ గూర్చు ధర్మ సుగుణమొకటి. 323

ఆ. వ్యయమొనర్ప వచ్చు వారకాంతాదుల,
ఘనవిలాసములను మినుక వచ్చు
పాత్రమెఱిఁగి యొసఁగు భవ్యగుణంబింపు,
చిక్కఁగానిరాదు చక్కఁపుగతి. 324

ఆ. ధనము కలిగి కలిగి ధర్మగుణంబును, బాత్రమెఱిఁగి యొసఁగి పావనులయి
వన్నెఁగన్నవారు మిన్నగా నుండరు, వారికథలు జన్మతారకములు. 325

ఆ. ఇట్టి ధర్మరతుల కేనా ప్తతవహించి, యుండి యనుభవించుచుండియున్న
శాశ్వతమగు కీర్తి జగమున వీరికి, వెలయఁ జేయ నాకు విధియ కాదె?

ఆ. కవిని నేను నాదు ఘనహితుల్వీరలు, ధర్మరతులు నేను ధర్మహితుఁడ
ధనము కొల్లవెట్టి దానముల్సేయంగ, నన్ను సంభావించి వన్నె యిడుదు.
ఆ. నాదుహితులవన్నె నావన్నెగానెన్ని, కోలుకూడ నాకు మేలెకాదె?
ధనికుఁడిద్దికన్న ధార్మికుండగుటన్న, నింతకన్న జగతి కేదిసుగతి? 328

తే-గీ. చరితమీయది ధర్మార్థ భరితమగుటఁ,
జదివినను విన్న నెడఁదలు కుదిరికపడి
ధార్మికతదాన సౌజన్య తారకమును,
గలుగునందుఁ దథాస్తుచుఁ బలుకుఁడీరు. 329

కం. రాజద్విపుల జగజ్జన, నీజనకులు మీకునిట్టి నిర్మల చరితల్
తాఁజెప్పక వినెమక్కువ, తోఁజూచెదరనుచు నమ్మ దుష్టులారా!

తే-గీ. పార్వతీశ్వరులార మీ పాదభక్తి
మహిఁజతుర్విధ కవితా సమర్థుఁడనయి
కవితచాతురి బహువిధ కావ్యములను,
గానఁబలచితి నిష్ఠను గనుఁడొకింత. 331

రథబంధసీసము.

శ్రీలోకపతిమాన్య శ్రీపతి సాయకా నిగమాశ్వ భూరథ నగపచాప
పురహారనగధీర భోగిరాట్చురుకం కణసురేంద్రతుక కామదమన
షోడశస్వచ్ఛాంశు శుభ్రదేహాకృష్ణ కంధరాసత్తపో ఘనలలాట
నేత్రకృష్ణప్రియ నిర్వ్యాజమత్తేభ హారిరాక్షసనాశ యక్షపాత్ర
తే. కష్టమెల్లఁబాపి ఘనమైన గుణివిద్య, నాస్థకెచ్చరికగ నాప్తతన్ను
రాలయంపుహాయినందుకో శాగ్రైన, యనువుమాకొసంగనాను బాడి.

కందగీత గర్భిత చంపకమాల.


చ. శివనగకేశ్వరా మహిత శ్రీనగనాయక మాధవాప్తనా
కవిభునుతాహరా సతత కాంచనభూధర చాపదేవబాం
ధవనిగమాంచితా వరద దాపఁగనేల భవద్ధితుండభై
రవజనకాననుం గరుణ రక్షణచేయుము కన్యకాపతీ. 333

కం. నగరేశ్వరామహితశ్రీ, నగనాయకమాధవాప్త నాకవిభునుతా
నిగమాంచితా వరదదా, పఁగనేలభవద్ధితుండ భైరవజనకా.

తే. మహితశ్రీనగనాయక మాధవాప్త, సతతకాంచనభూధర చాపదేవ
వరదదా పఁగనేల భవద్ధితుండఁ, గరుణారక్షణచేయుము కస్యకాప.

ఇది సరస చతుర్విధ కవితా సామ్రాజ్య ధురంధర
నాదెళ్ల పురుషోత్తమకవి వరప్రణీతంబగు
ధార్మికోల్లాసిని
సంపూర్ణము.





ఒకవైపు నాలవబారున 'పురుషోత్తమకవి' యనియు మఱువైపు నాలవబారున 'రామకృష్ణయగుప్త' యనియు నడిమిబారున '(శ్రీ) కన్యకానగరేశులారా! పిచ్చయంగైకొనుడి' యనియు ఇందేరుపడి యున్నవి.

మరణశాసనము.

క్రీ॥శ 1915 సం॥ ది 6 మార్చికి సరి యైన ఆనందనామ సం॥ ఫాల్గుణ బ ౧౧ స్థిరవారము నాటిభున కృష్ణాడిష్ట్రిక్టు రిజిష్ట్రారు వారియిలాకా బందరు చెన్నగిరిపేట కాపురస్థులు వైశ్యులు వర్తకము వగైరా వృత్తివంతులు లేటు తమ్మన నరసింహముగారి కుమారుడు సుమారు 20 సంవత్సరముల వయస్సుగల పిచ్చయ్య అనే నేను మంచి తెలివితోను జ్ఞానముతోను వ్యక్తితోను వ్రాయించిన విల్ అనే మరణశాసనము.

మా తండ్రిగారయిన లేటు తమ్మన నరసింహముగారు వారిసోదరులతో సుమారు 7 సంవత్సరముల క్రిందట విభాగములు అయి వేరుగా ఉంటూ యెవరిభాగ లబ్ధము అయిన ఆస్తులకు వారు అవిచ్ఛిన్నముగా హక్కుభుక్తములు కలిగి అనుభవిస్తూ కాలంచేసినారు.

2. మా తండ్రిగారికి నేనున్ను వేంకట సుబ్రహ్మణ్యం అనే పేరుగల మైనరు కుమారుడున్ను ఉన్నాము. సదరు వేంకట సుబ్రహ్మణ్యమనే చిన్నవానిని మా తండ్రిగారు సజీవులయి యుండగానే మా తండ్రిగారికి విభక్త సోదరుడున్ను నాకు పినతండ్రిన్ని అయిన లేటు వీరభద్రుడుగారికి యథాశాస్త్రీయముగా దత్తత యిచ్చినందున ఆ కుటుంబమునకు ఆ చిన్నవాడు కర్త అయి యున్నాడు.

3. నాకు జనకతల్లిన్ని నా తండ్రిగారికి ప్రథమ భార్యయున్ను అయిన లేటు నాగరత్నమ్మగారు నా తండ్రిగారు సజీవులయియుండుగానె కాలంచేసినందున తిరిగి సత్యప్రసన్ననరేశ్వరాంబ అనే ఆమెను వివాహమాడినారు ఆమెకు పుత్రపుత్రికా సంతాన మేమియు లేదు ఆమె సజీవురాలయి యున్నది.

4. నా తండ్రిగారు కాలంచేసే నాటికి నేను మైనారిటీలో ఉండడమువల్ల నా తండ్రిగారి తాలూకు నాకు హక్కుగల నా తాలూకు ఆస్తిని నా పినతండ్రి అయిన తమ్మన రామకృష్ణయ్యగారు మా నాయనగారు చేసిన యేర్పాటు ప్రకారము వశపరచుకొని కమాయిషు చూస్తూ వ్యవ

హరించినారు. అట్టియీయావదాస్తిని నాకుమైనారిటీ వదలి నేను మేజరును అయిన వెంటనే సదరు రామకృష్ణయ్యగారి వద్దనుంచి నేను ఒప్పగించుకొని నేను స్వేచ్ఛగా వ్యవహరించుకొంటూ వున్నాను.

5. నా పినతండ్రి అయిన లేటు వీరభద్రుడుగారు నా తమ్ముడయిన వేంకటసుబ్రహ్మణ్యమనే యతనిని దత్తతచేసికొనేసరికి సదరు వీరభద్రుడుగారు చనిపోయినందున ఆయనచేసిన యేర్పాటు ప్రకారము ఆయనదత్తత కుమారుడు మైనరు వెంకటసుబ్రహ్మణ్యము ఆస్తికి ఆచిన్నవానికి జనకతండ్రియయిన నరసింహముగారు గార్డియనుగా ఏర్పడి వ్యవహరిస్తూ సదరుమైనరు ఆస్తిని మా తండ్రిలెక్కలలో జమకట్టినందున సదరుసొమ్మును మాతండ్రిగారు చేసిన యేర్పాటు ప్రకారము నాలెక్కలలోనుంచి మినహాయించి నా పినతండ్రి అయిన రామకృష్ణయ్యగారి పరంగా ఇవ్వబడినది. ఆ మైనరుయందు సదరు రామకృష్ణయ్యగారికి వుండే ప్రేమాతిశయముచేత సదరు మైనరు ఆస్తికి రామకృష్ణయ్యగారు గార్డియనుగా వుండి కాపాడుతూవున్నారు. ముందు ఆ చిన్నవానికి మైనారిటీ వదలేవరకు సదరు మైనరు ఆస్తిని సదరు రామకృష్ణయ్యగారే కాపాడుతారు గనుక సదరు మైనరు ఆస్తివిషయములో నేను చేయవలసిన యేర్పాటు ఏమిన్ని లేదు.

6. నా భార్యఅయిన వేంకటసత్యనాగరత్నముయందు నాకుమగచిన్నవాడు ఇప్పటికి సుమారు 3 నెలల క్రిందట జననమై జననమైనరోజుననే మృతిపొందినాడు ఆ మరురోజుననే నాభార్యకాలంచేసినది. గనుక ఇప్పటికి నాకు భార్యగాని పుత్రపుత్రికా సంతానముగాని యేమియు లేదు.

7. నాకు దిగువ షెడ్యూలులో వుదహరించిన స్థిరచరరూపకమయిన ఆస్తులు వుండివున్నవి. ఈ ఆస్తులుయావత్తు నా యిష్టానుసారం స్వేచ్ఛగా దానాధమన విక్రయార్హముగా నేను వినియోగపరుచుకోదగిన నాస్వంతఆస్తులు అయివున్నవి. ఈఆస్తులయందు ఇతరులెవరికిని ఏవిధమయిన హక్కుభాధ్యత స్వాతంత్ర్యములు లేశమున్ను లేవు. ఈ ఆస్తి విషయమయి యిదివరకు ఎవరికిని ఏవిధముగాను వుయిల్ చేసి యుండలేదు. నేను లోకులకు తీర్చవలసిన ఋణములు లేవు. మా తండ్రులు

పంపిణీచేసుకొనే సమయములో జాయంటునవుంచుటకు ఏర్పఱచుకొన్న బాపతు రూ. 3212-8-0 డిపాజిటుగా నాలెక్కలో నిల్వవుంచబడియున్నది. సదరుపైకము మా తండ్రులయొక్క కుటుంబము వారి అందరి యిష్టప్రకారము వినియోగ పడవలసినదయివున్నది. లేక పంపిణీచేసుకునే మొదల యిందులో నాఅయిదవవంతుకు రాబడే మొత్తము నాయెస్టేటుకే చెందవలసియున్నది.

8. నాకు షుమారు 3 నెలల క్రిందట సంజూజాడ్యము ఏర్పడి సదరు వ్యాధితో చాలబాధపడుతూ సీరసస్థితిలోవుండి యేవేళకు మరణము తటస్థపడునో అనుభీతితోవున్నాను. అందువల్ల నాకువున్న నాతాలూకు యావదాస్తి విషయమయినా అనంతరమందు జరుగవలసిన యేర్పాట్లను గురించి నేను మంచిచెడ్డలు స్వయముగా తెలుసుకోతగిన జ్ఞానముతోను తెలివి తేటలతోను వ్యక్తితోను వుండగానే తగిన యేర్పాట్లు చేయడము యుక్తమనియెంచి యీదిగువ వ్రాయించిన యేర్పాట్లు చాయడమైనది.

9. నాకువుండుగున్న స్థిరచరాస్తుల వివరము.

రూ. 4369-13-0 (1) బందరు గొడుగుపేటలో వున్నటు వంటిన్ని లేటు కురుచేటి వేంకటరత్నముగారి తాలూకు సేను కోర్టువేలములో కొనిపించి సటువంటిన్ని మ్యూనిసిపల్ నెం   రు పెంకుటి భవంతిన్ని ఈ యిల్లుమరమ్మతు నిమిత్తం తెప్పించిన సిమెంటు పీపాలు 10 సహా.

1650-3-0 (2) బందరు రాబర్ట్సన్ పేటలో వున్నటువంటిన్ని దారా వీరభద్రుడుగారి వద్దను నేను కొన్నటువంటిన్ని పెంకుటికొట్టు.

500-0-0 (3) బెజవాడ త్రిపురసుందరీకాటన్ ప్రెస్ అండుకోలో వుండే షేర్లు 2.

200-0-0(4)ఏలూరుకృష్ణాజ్యూటుఅండుకాటన్ మిల్లులోనినా షేర్లు2.

6720-0-0

రూ 50000 - 0 - 0 (5) నాతాలూకు చిట్టా ఆవర్జాలనుబట్టి నాకు రావలసిన బాకీలుగాని నిల్వ పైకముగాని షుమారు యాభై వేల రూపాయలు.

ఈ ఆస్తి నాకు కలిగివున్నది. 7 వ పేరాలో కనపరచిన డిపాజిట్లు పైకం కూడ సదరు మొత్తములోనే చేరియున్నది.

10. ఈ ఆస్తియావత్తు నాస్వాధీనాను భవములోనేవున్నది. ఈ ఆస్తిని కాపాడి వృద్ధిచేయుటకుగాని నేను దిగువ వ్రాయించిన యేర్పాట్ల ప్రకారం వినియోగ పరచుటకుగాని నాకు ముఖ్యబంధువులయిన,

1. నా పినతండ్రి తమ్మన రామకృష్ణయ్యగారు
2. డిటో తమ్మన గోపాలంగారు
3. డిటో తమ్మన లక్ష్మీకాంతయ్యగారు
4. డిటో తమ్మన సుబ్బారావుగారు
5. — పులివర్తి వెంకటపరదేశయ్యగారు

వీరు అయిదుగురిని ఎగ్జిక్యూటర్లనుగా ఏర్పర్చడమయినది. గనుక నా తదనంతరం వెంటనే యీ యావదాస్తులను సదరు ఎగ్జిక్యూటర్లు వశపర్చుకొని యీదిగువ వుదహరించిన యేర్పాట్లప్రకారం నెరవేర్చవలసినది. యీ ఆస్తులు సదరు ఎగ్జిక్యూటర్లలో మొదటి వారయిన తమ్మన రామకృష్ణయ్యగారి వశమందు ఇదివరకే వుండివున్నది. ముందున్న వారి వశమందే వుంచుకొని నేనుచేసిన యేర్పాట్లప్రకారము అమలుజరుపవలసివచ్చినప్పుడు మిగతా నలుగురితో సంప్రతించి మెజార్టీవారి అభిప్రాయము ననుసరించి అమలు నెరవేర్చవలసినది. అట్లా నెరవేర్చే విషయములో ఏవిధమయిన ఆక్షేపణాలు వుండనేరవు.

11. ఇతర గ్రామాదులలో జరుగవలసిన పనుల విషయములోనేమి బందరులో జరుగవలసిన పనులవిషయములోనేమి యెవరికి వీలయినపనులువారు రామకృష్ణయ్య గోపాలంగార్ల యిష్టంమీద జరిగించవలసినది.

12. ఈ యేర్పాటులను నెరవేర్చడమువిషయములలో అయిదుగురు ఎగ్జిక్యూటర్లు ఏకకాలమందు సమకూడనియెడల ముగ్గురికి తక్కువ లేకుండ ఏకీభవించి పనులు నెరవేర్చవచ్చును. ఇందులో ఏ యెగ్జిక్యూటరయినా ఖాళీ అయినయెడల మిగతావారికి అనుకూలమనితోచే మరివకరిని అప్పాయింటుమెంటు చేసుకోవచ్చును. ఏయెగ్జికూటరయినా అక్రమంజరిగించినట్లు మిగతా నలుగురికి తోచినయెడలగాని యెగ్జిక్యూటరుగా వుండుటకు

మధ్యకాలములో యెవరికయినా యిష్టము లేకపోయిన యెడలగాని అట్టి ఎగ్జిక్యూటరును తగ్గించి మిగతా వారి యిష్టప్రకారము మరివకరిని నియమించవచ్చును.

13. ఈ యెగ్జిక్యూటర్లు ఈవుయిల్లో వ్రాసినపనులు నెరవేర్చే విషయములో దావాలుచేయుటకు బాకీలువసూలు చేయుటకుగాని పవరాఫ్ అట్టర్నీలిచ్చుటకుగాని, దస్తావేజులు వ్రాయుటకుగాని, వ్రాయించుకొనుటకుగాని రిజస్ట్రర్లుచేయుటకుగాని యిందులో వ్రాసినవిగాక యింకాయేమయినా మిగిలేయెడల ఖర్చుపెట్టుటకుగాని, బాకీలు ఫయిసలుచేసుకొనే విషయములో తీసివేయవలసి వచ్చునప్పుడుగాని సర్వ స్వాతంత్ర్యము లున్ను సదరు ఎగ్జిక్యూటర్లకు గలిగియుండవలసినది. బాకీలువసూలుచేసే విషయములోనున్ను దావాలు వారంటు అమల్లు జరిగించవలసి వచ్చినప్పుడున్ను అధికారముముఖ్యముగా రామకృష్ణయ్య గోపాలంగార్లయందుగాని వారువుభయులలో ప్రత్యేకం యెవరియందైనాగాని వుంచవలసినది. నాఅనంతరమందు జరిగించే యావత్తుకమాయిషుకు క్రమమయిన లెక్క వుంచవలసినది. చరాస్తులు విక్రయించడం విషయంలో యెగ్జిక్యూటర్లకు అధికారముకలిగి యుండవలసినది.

14. నా తాలూకా ఆస్తివిషయమై చేసినయేర్పాట్లప్రకారముజరిగించుటకు ధర్మకార్యములు నెరవేర్చేవిషయములలో అప్పటిస్థితులను బట్టి యీవుయిల్లోవ్రాసిన సంగతులను మార్పులు చేయవలసి వచ్చేయెడల యెక్సిక్యూటర్లు అయిదుగురు ఆలోచించి అయిదుగురికి మార్చవలసివుంటుందని యేకాభిప్రాయం కలిగే యెడల వారి యిష్టప్రకారము జరిగించవచ్చును. నేనువ్రాసినదానికంటె హెచ్చుఖర్చు పెట్టుటకుగాని, తక్కువ ఖర్చుపెట్టుటకు గాని అట్టి స్వతంత్రం యెక్సిక్యూటర్లలో మెజార్టీ వారికి అధికారముకలిగి వుండవలసినది. నాతాలూకు ఆస్తివిషయమయి చేసిన యేర్పాట్ల వివరము.

(1) రుప 600-0-0 వకటో అయిటం గొడుగు పేటలోని యిల్లు సత్రంకింద వుపయోగపర్చుటకు నిర్ణయించినాను గనుక అందు

లోఉన్న సిమెంటుపీపాలుకాక యింకా ఆరువందల రూపాయలు ఖర్చుపెట్టి అవసరమైన మరమ్మతులు చేయించవలసినది.

(2) 5001 - 0 - 0 సదరు సత్రముకు ప్రతినిత్యము ముగ్గురు బ్రాహ్మణులకు భోజనముపెట్టించుటకుగాను ఫండునిమిత్తము అయిదు వేల వక్క-రూపాయ వుంచవలసినది. ఈ సొమ్ముపైన వచ్చేవడ్డీ పుచ్చుకుంటూ ఆ ఆదాయంవల్ల సత్రం ఖర్చుజరపవలసినది.

(3) రెండవ అయిటం రాబర్ట్సను పేటలోని కొట్టుగోసం రక్షణ నిమిత్తం వుపయోగపరచుటకు నిర్ణయించినాను గనుక ఆకొట్టువల్ల వచ్చే ఆదాయంలో పన్నులు మరమ్మతులు వగైరాలుపోగా మిగిలిన సొమ్ముతో గోవులకు మేత వేయించుటకు ఖర్చుపెట్టవలసినది.

(4) 10002 - 0 - 0 మద్దిపట్ల గ్రామములో చెర్వువద్దనునా పేరుమీద శివాలయము కట్టించుటకు 5001 - 0 - 0 కట్టుబడికి ప్రతిష్ఠవగయిరాలకు ఖర్చుపెట్టవలసినది. అయిదువేల వక్క-రూపాయలు. 5001 - 0 - 0 ఈ శివాలయంకు ప్రతినిత్యం నిత్యనైవేద్య దీపారాధనలకు ఉత్సవములకు ఫండుని॥ యేర్పరచినది అయిదువేల వక్క-రూపాయమీద వచ్చేవడ్డీ ఖర్చుపెట్టుతూ వుండవలసినది.

(5) 5001 - 0 - 0 కంచా కోడూరుగ్రామంలో వున్న విష్ణ్వాలయం మరమ్మతు ప్రతిష్ఠ వగయిరాలకు ఖర్చుపెట్టుటకు ఏర్పరచినది అయిదువేల వక్క-రూపాయ.

(6) 2002 - 0 - 0 మద్దిపట్లగ్రామంలో శివాలయ సమీపములో బాటసారులు నివసించుటకు వుపయోగ పడుటకున్ను నాపేరు మీద యిస్కూలు స్థాపించుటకున్ను 1001 - 0 - 0 కట్టడము నిమిత్తము ఖర్చు పెట్టవలసినది. 1001 - 0 - 0 ఇందుకు ఫండు నిమిత్తం యేర్పరచినది. వెరసి రెండువేల రెండురూపాయలు.

(7) 1001 - 0 - 0 మద్దిపట్ల గ్రామములో మూతాలూకుధర్మ చెరువుకు మెట్లుకట్టించుటకు ఖర్చుపెట్టవలసినది పదివందలవక్క-రూపాయ.

(8) 101 - 0 - 0 బందరు సర్కిల్లిపేటలో శ్రీవేణుగోపాలస్వామివారి ఆలయంలో దీపారాధన మామూలుతాలూకు శాశ్వతముగా

జరుపగలందులకు ఫండు నిమిత్తం యేర్పరచినది. నూటవక్క-రూపాయలు, ఈ అసలు ఉంచి ఇందుపైన వచ్చేవడ్డీమాత్రంపైన వ్రాసిన దీపారాధనకు ఖర్చుపెట్టుతూ వుండవలసినది.

(9) 216 - 0 - 0 పమిడిముక్కల అగ్రహారము కాపురస్థులు మా అయ్యవార్లంగారికి బంగారపు లింగకాయ చేయించి యిచ్చుటకున్ను దంపతులకు పట్టు పీతాంబరముల నిమిత్తమున్ను 100-0-0 నూరు రూపాయలు. 116 - 0 - 0 వారికి బహుమతిగా ఇయ్యవలసినది. వెరశి రెండువందల పదహారు రూపాయలు.

(10) 501 - 0 - 0 మా పురోహితులు కాశిభట్ల సుబ్బయ్యగారికి పుత్రపౌత్రపారంపర్యం దానాదమన విక్రయార్హత లేకుండా ఆదాను అనుభవించుట కొరకు భూమికొని యిచ్చుటకుఖర్చుపెట్టేనిమిత్తం అయిదువందల వక్క-రూపాయలు.

(11) 2000 - 0 - 0 నామారుడుతల్లి సత్యప్రసన్నన రేశ్వరాంబగారికి స్వతంత్రాధికారముతో యివ్వవలసినది రెండువేలరూపాయీలు.

(12) 5000 - 0 - 0 ఆమె మనోవర్తినిమిత్తం నెల 1కి రు 25. చొప్పున యివ్వగలందులకు ఫండునిమత్తము ఆమె యావజ్జీవ పర్యంతరం యివ్వగలందులకుఫండుగావుండవలసినది ఐదు వేలరూపాయీలు.

(13) 500 - 0 - 0 లేటు నాపెత్తండ్రి పిచ్చయ్యగారి భార్యనాగరత్తమ్మ గారికి అయిదువందలరూపాయలు.

(14) 1000 - 0 - 0 నాపెత్తండ్రి వెంకటచలంగారి భార్యా పిల్లలకు చెంద గలందులకు వెంకటచలం గారి పరంగా యివ్వవలసినది వెయ్యిరూపాయిలు.

(15) 1000 - 0 - 0 నాపినతండ్రి గోపాలంగారి భార్యా పిల్లలకు చెంద గలందులకు ఆయన పరంగాయివ్వవలసినది వెయ్యిరూపాయిలు.

(16) 2000 - 0 - 0 నాజనక సోదరుడు వెంకటసుబ్రహ్మణ్యం మైనరు కుటుంబమునకు:— 1500 - 0 - 0 వెంకటసుబ్రహ్మణ్యంకు 300 - 0 - 0 యీయనతల్లి లక్ష్మీనరసమ్మగారికి

200 - 0 - 0 యీమె అక్క మా జేటి చంద్రయ్యగారి భార్యకు వెరసి రెండువేలరూపాయీలు.

(17) 1000 - 0 - 0 నాపినతండ్రి తమ్మన రామకృష్ణయ్యగారి కుటుంబ ముసకు ఆయనపరంగా యివ్వవలసినది వెయ్యిరూపాయిలు.

(18) 500 - 0 - 0 మానాయ నమ్మభద్రమ్మగారికి యావజ్జీవ పర్యంతరం నెల 1కి నూటికి రు 0-8-0 చొప్పున వడ్డీ యిచ్చుటకు ఘంను నిమిత్తం అయిదువందలరూపాయలు.

(19) 1000 - 0 - 0 మాఅమ్మమ్మ పుడత్తు కన్నయ్యగారి భార్య మీనమ్మగారికి వెయ్యిరూపాయీలు.

(20) 100 - 0 - 0 మొండూరి చలమయ్యగారికి నూరురూపాయిలు.

(21) 500 - 0 - 0 మద్దిపట్ల కాపురస్థులు తమ్మన లక్ష్మికాంతయ్యగారి కుమారుని వివాహం నిమిత్తంవారికి యివ్వవలసినది 400 - 0 - 0 నాల్గు వందలరూపాయలు వారి తమ్ముడు లేటుతమ్మన శ్రీరాములుగారి భార్య వెంకట రత్తమ్మ గారికి 100 - 0 - 0 నూరు రూపాయిలు. వెరసి అయిదువందల రూపాయిలు.

(22) 800 - 0 - 0 తమ్మన వీరేశలింగంగారి కొమారుడు సుబ్బారావుగారి కుటుంబమునకు 500 - 0 - 0 సుబ్బారావుగారి కుమార్తె వివాహమునకు ఆయన పరంగా ఇవ్వవలసినది అయిదు వందల రూపాయిలు. 200 - 0 - 0 యీయన తమ్ముడుతమ్మనచినలక్ష్మి కాంతంగారికి రెండువందలు 100 - 0 - 0 యీయన తల్లి దుర్గాంబగారికి నూరురూపాయిలు. వెరశి యెనిమిదివందల రూపాయిలు.

(23) 200 - 0 - 0 ఆతుమ్మూరి నాగయ్యగారి భార్య వెంకటరత్తమ్మగారికి రెండు వందలరూపాయిలు.

(24) 100 - 0 - 0 వరదా బ్రహ్మానందంగారి భార్యా బాపనమ్మగారికి నూరురూపాయిలు.

(25) 200 - 0 - 0 ఘంటసాల పెదవీరభద్రుడుగారి కొమారుడు నారాయణమూర్తిగారికి రెండువందలు.

(26) 100 - 0 - 0 తమ్మన రంగయ్యగారి భార్య రంగనాయకమ్మగారికి నూరురూపాయలు.

(27) 200 - 0 - 0 ఘంటసాల చిన వీరభద్రుడు గారి కుటుంబమునకు గాను వారి పరంగాయివ్వవలసినది రెండువందల రూపాయిలు.

(28) 100 - 0 - 0 కొత్త పున్నయ్యగారి భార్య మాణిక్యమ్మ గారికి నూరురూపాయిలు.

(29) 100 - 0 - 0 మాటూరి ఆదెమ్మగారికి నూరురూపాయిలు.

(30) 50 - 0 - 0 ఘంటసాల భద్రయ్యగారికి యాభైరూపాయిలు.

(31) 300 - 0 - 0 నాతాలూకు లెక్కపని చూస్తూవున్న చందలూరి వెంకటసుబ్బారావుగారికి మూడువందలరూపాయిలు.

(32) 100 - 0 - 0 పొట్లూరి వెంకటరామానుజయ్య గారికి నూరురూపాయిలు.

(33) 100 - 0 - 0 తోట వీరయ్య వివాహము నిమిత్తం నూరురూపాయిలు.

(34) 50 - 0 - 0 మాటూరి శ్రీరాములు గారికి యాభైరూపాయలు.

(35) 75 - 0 - 0 తాతా కనకయ్యగారికి డెబ్బదిఅయిదురూపాయలు.

(36) 75 - 0 - 0 అల్లూరి వెంకటరత్నముగారికి డెబ్బది అయిదు రూపాయిలు.

(37) 100 - 0 - 0 యిమ్మడి వెంకట సూర్యనారాయణ గారి తల్లికి నూరురూపాయిలు.

(38) 75 - 0 - 0 పేరూరు సుబ్బయ్యగారికిడెబ్బదిఅయిదురూపాయలు

(39) 200 - 0 - 0 పులివర్తి పుల్లయ్యగారి వివాహం నిమిత్తం రెండు వందల రూపాయిలు.

(40) 1000 - 0 - 0 నాపుత్తరక్రియలకు వెయ్యి రూపాయలు ఖర్చుపెట్టవలసినది.

(41) 500 - 0 - 0 నాకు ప్రతిసంవత్సరం జరగవలసిన ఆబ్దీకములకు ఆదా వుపయోగపరుచుటకు ఫండునిమిత్తం అయిదువందల రూపాయిలు.

(42) 50 - 0 - 0 నంగేగడ్డ వెంకటస్వామిగాడికి యాభైరూపాయిలు.

(43) 50 - 0 - 0 రాచాకలి సుబ్బిగాడికి యాభైరూపాయిలు.

(44) 1000 - 0 - 0 పులివర్తి వెంకటపరదేశయ్యగారిభార్య సుబ్బమ్మగారికి వెయ్యిరూపాయిలు.

44550 - 0 - 0 వెరశి.

యిందులో 2, 4, 6, 8, 12, 18, 41 అయిటముల సొమ్ము ఫండుగాయుండవలసినది. గనుక అవి తమ్మన రామకృష్ణయ్యగారివద్దను నె 1 కి నూటికి రు 0 - 8 - 0 చొప్పున సాలుసరి కాంపౌండు వడ్డికివుంచి ఆవడ్డీ పుచ్చుకొని పైన వ్రాశినప్రకారం జరిగించవలసినది. యెక్సికూ్యటర్లకు అనుకూలమయిన భూవసతులు కుదిరినప్పుడు అసలుసొమ్ము ఆయనవద్ద పుచ్చుకొని భూములుకొని అందుపైన వచ్చే ఆదాయిన వ్రాశిన ప్రకారం ఖర్చుపెట్టవలసినది. సదరు పైకం తమ్మన రామకృష్ణయ్యగారు తనవద్ద వుంచుకోననే యెడలగాని అక్కడతీసికొని యితరత్రా యివ్వడం యుక్తమని యెక్సికూ్యటర్లు మెజార్టీవారికి తోచినప్పుడుగాని ఆపైకముఅక్కడనుంచి తొలగించి యెక్సికూ్యటర్లకు అనుకూలమయినచోట బదుళ్లు యివ్వవచ్చును.

15. పూ మారుడుతల్లి తమ్మన సత్యప్రసన్న నరేశ్వరాంబ గారికిన్ని తమ్మన భద్రమ్మగారికిన్ని మనోవర్తి నిమిత్తం యేర్పరచినఫండుపయికం వారి అనంతరం సత్రమునకున్ను, శివాలయమునకున్ను ఆపయికంమీద వచ్చేఆదాయం వుపయోగపర్చవలసినది.

16. సత్రముకున్ను, శివాలయముకున్ను, విష్ణ్వాలయం వగైరాలకున్ను కావలసినపనులుమూడుసంవత్సరములలోపూర్తిచాయవలసినది.

17. నాభార్యాతాలూకుషుమారుమూడువేలరూపాయలుకిమ్మతుగల వెండిబంగారపువస్తువులు నాభార్యాతల్లి అయిన పులివర్తివెంకటపరదేశయ్యగారి భార్య వెంకటసుబ్బమ్మగారి వద్దను ఉన్నవి. అందులో భంగారపు గాజులు నాలుగున్నూ, పుదుచ్చేరీ గుల్లగొలుసులున్నూ, నామరదలు తమ్మనపార్వతమ్మకున్నుకంటెమూ మేనత్త సదరు సుబ్బమ్మగారికిన్ని

తతిమ్మావస్తువులు ఆమెకొమార్తెల వివాహంనిమిత్తం చెందగలందుల కున్ను యేర్పర్చడమయినది. నాతాలూకు వస్తువులలో పదకంనాజనక సోదరుడు వెంకటసుబ్రహ్మణ్యమునకున్ను చెందవలశ్నిది.

18. గృహోపకరణములు వగైరాసామానులు నాసనతి తల్లి గారికి కావలసినవిమాత్రం వారికి యిచ్చి మిగతాగృహోపకరణములు యినపపెట్టె వగయిరాలు నాయెస్టేటు క్రిందనే చేర్చవలసినది సదరు వుయిలులోపైన 9 పేరాలో కనపర్చిన 3,4 అయిటములు పేర్లు యెస్టేటుకే చెందవలశినది.

19. సదరు యస్టేటు, యావత్తున్ను, యెక్సిక్యూటర్లలో మొదటి వారయ్ను రామకృష్ణయ్యగారి స్వాధీనమందుంచుటకు పైన వ్రాయబడి యున్నది. అయితే యేహేతువచేతనయినా యెక్సికూటర్లకు భిన్నాభిప్రాయములు కలిగేయెడలమెజార్టీ వారియిష్టప్రకారం జరిగించవలసినది.

20. నాయస్టేటుకు రావలశ్ని పయికం వెంటనే వసూలుచేయిస్తూ పారు బాకీలుపోను వసూలు అయిన మొత్తంలోధర్మకార్యములునిమిత్తం వ్రాశ్ని సొమ్ము ముందుతీసి మిగిలిన సొమ్ములో లెగసీలకుపైన యేర్పరచిన మొత్తములు వడ్డీలేకుండా యెవరివి వారికిగాని వారి వారసులకుగాని సంవత్సరమునాటికి యివ్వవలసినది. లెగసీలకు యివ్వవలసిన మొత్తములకు తక్కువ సొమ్మువుండే యడల ఆసొమ్మునుబట్టి దామాషా ప్రకారము యివ్వవలశినది. యిందులో ముందుయివ్వడం ముఖ్యమని యెక్సికూటర్లకు తోచేయడల వారి యిష్టప్రకారం జరిగించ వచ్చును. యిది నామనస్ఫూర్తిగా మంచితెలివితోను జ్ఞానముతోను వ్యక్తితోను వ్రాయించ్ని వుయిలు అనే మరణశాసనము. తమ్మనపిచ్చయ్య

యిందుకు సాక్షులు. ఘంటసాల చ్నివీరభద్రుడువ్రాలు.

షేఖ్ ఇమామ్

తాతా కనకయ్య వ్రాలు.

తమ్మన గోపాలం వ్రాలు.

తమ్మన పిచ్చయ్య బ్రదర్ రామకృష్ణయ్య వ్రాలు.

దీ. సీతారామాచార్యులు వ్రాలు.

వుడత్తు సుబ్రహ్మణ్యంగారి చెర్వువద్ద దోరస్లు వేంకటరత్నంగారు వగయిరాలు కట్టించే శివాలయముకు ప్రతిష్ఠకు నాతాలూకు వస్తువులు వగయిరా చరాస్తి అమ్మకంలోనుంచి రుప్క 200-0-0 రెండువందల రూపాయీలు ప్రతిష్టకాలమందు యివ్వవలశినది.

Thammana Pitchayya

యిందుకు సాక్షులు. తమ్మన రామకృష్ణయ్య వ్రాలు.

తమ్మన సుబ్బారావు వ్రాలు.

దస్తూరీ పొట్లూరి వెంకట రామానుజయ్య.

(True Copy,)

ది 8 మార్చి 15 నాడు సీలుచేసిన కవ్వరు రిజిస్ట్రారువద్దనీయబడినది.

ఈ విల్లు ది 21 జులై 1915 సం. తేదిని తమ్మన రామకృష్ణయ్య గారి యెదుట రిజిస్ట్రారుగారు విప్పి దీనిని రిజిస్ట్రి చేసినారు. ఇది మూడవ పుస్తకమునందు ఇరువదినాలుగవ దస్తావేజుగా వ్రాయంబడి యున్నది. కృష్ణాడిస్ట్రిక్టు రిజిస్ట్రారువారి యధికారమున *A. Kantayya.* గారిచే రిజిస్ట్రిచేయబడినది.

అనుబంధము.

విల్లోనున్న పనులన్నియుం బూర్తికాకున్నను బహుకష్ట సాధ్యములును జీదరఁబుట్టించునవియుఁ గల్లోలములు గలిగించునవియు నగు నట్టికార్యములన్నియు నెఱవేర్పఁబడినవి. చిల్లరబాకీలునట్లే వసూలయినవి. ఇంక రెండు పెద్దబాకీలు మాత్రమె రావలసియున్నవి. శివవిష్ణ్వాలయములుం దటాక సోపానములును బాఠశాలా భవనమును మాత్రమె అట్టెయున్నవి. వీనికివలసిన సొమ్ము సిద్ధముగనెయున్నది. కంట్రాక్టిచ్చినను గానే కలవుగదా. పనులందుఁ జిక్కులేమియు నుండనివి. తగిన ముహూర్తము చిక్కఁగానె యారంభింపఁబడి వడిగాఁ బూరింపఁబడును. ఇంతలో నీగ్రంథము తయ్యారయినది. ఇది పిచ్చయ్య చరిత్రము నాతని గుణాద్యభివర్ణనముఁగాని ఎగ్జిక్యూటర్సుయొక్క పనులరిపోర్టుకాదు గనుక ఇదిరచింపఁబడిన వెంటనె ప్రకటింపఁబడుటయె మిగులయుక్తమని తోఁచినందున నిట్లు ప్రచురింపఁబడినది. పిచ్చయ్యయిపుడుండి మతిమాఱివేఱు పనులు చేయునేమొయని కొనవలసినదుండదుగదా. ఎట్లయినను విప్రకారము పనులు జరిగియేతీరును. ఆనిర్వాహకత్వము భగవదనుగ్రహమున మాకె దక్కునెడల అల్లమద్దిపట్లదేవుని పేరిమీఁద మఱేచిన్నగ్రంథమయిన నేర్పఱిపించి యాస్వామియునీ పిచ్చయ్య నేలునటుల తిరిగి ప్రార్థింపరాదా? ఇప్పటికీ బందరుపురమందలి కార్యములన్నియుం బూర్తినైనందులకు నీసంతోషము నందియున్న పట్టున నీపురమున వేంచేసియున్నట్టియుం బిచ్చయ్యకును దద్వంశజులకును దత్సకలాప్తబంధుసంతతికి నభీష్టవరప్రదాయక దేవతలగు శ్రీకన్యకాపరమేశ్వరీ నగరేశ్వరులకిదియిట్లిప్పటికి శ్రుతపఱచుటయు న్వారిందగు తెఱఁగునఁ బ్రార్థించుటయు ధర్మమేకదా. పైగనిదిసార్థకనామమై తద్దేవతల వరప్రసాదమునఁదగు ధార్మికుల కుల్లాసినియు నగుచుండును.

శుద్ధపత్రిక.

పేజి.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	18	దేను	దేసు
,,	25	విను	విని
4	5	తే-గీ	ఆ-వె
14	21	తే-గీ	ఆ-వె
16	8	రాఁబ	రాబ
17	11	ములఁ	ముల
21	7	వృద్ఢి	వృద్ధి
24	14	తడ్రి	తండ్రి
25	21	వల్లి	ఎల్లి
27	6	దియె	దనె
29	19	యన	యమున
,,	27	దేవేశు	తద్దేవు
,,	28	లవ్వో	లివ్వో
30	24	వ్యాజ్య	వ్యాజ్యే
32	21	ముల	ములు
34	22	జీన	జీవ
42	19	టుంబు	టులు
,,	25	తే-గీ	ఆ-వె
43	8	లతి	లితి
49	23	బాటు	పాటు

కృష్ణాజిల్లా మఛిలీపట్టణమునందు

నాదెళ్ల పురుషోత్తమ కవిగారి యొద్దను

వెలకుదొరకు పుస్తకములు.

రు 2-0-0 వేమనసూక్తిరత్నాకరము.

ఇన్ని వేమనపద్యాలు లోకములో నెక్కడను జిక్కవు. ఇందు 4035 పద్యములున్నవి. అన్నియు సలక్షణముగా దిద్దుబాటు పొందియున్నవి పైగా వేమన్నగారి చిత్రచరిత్రము తేటతెలుగున వ్రాయఁబడి అందు బొమ్మలపటాలుకూడఁ జేర్పఁబడి ఈ పుస్తకము మొదట కుట్టఁబడియున్నది. తప్పులుగా తప్పులుండిన 3 వేల పద్యాలబుక్కు మాత్రమే రు 2 వెలగదా. ఇంతటి అనుకూలగ్రంథము ఇంతచవకగా దొరకుట ఎంతో లాభము కాదా?

రు 2-0-0 పురుషోత్తమ కవీయము.

ఇదియొక క్రొత్తమాదిరి నిఘంటువు. ఇందు 3 అంతర్భాగములున్నవి.

(1) ఒక వికృతిపదమును దానిరూపాంతరము లన్నియునుండి అంతట దానిప్రకృతిరూపపదముండి పిమ్మట అర్థముండును. ఇది ప్రకృతిరూపప్రకాశిక.

(2) ఒక ప్రకృతిపదమును దాని రూపాంతరము లన్నియునుండి అంతట దానివికృతిరూపపదముండి పిమ్మట అర్థముండును. ఇది వికృతిరూపచంద్రిక.

(3) అట్లు ప్రకృతి వికృతి రూపములు లేకుండెడి తత్సమదేశ్యపదములన్నియుఁ గ్రమముగానుండి వాని రూపాంతరములుండి అర్థముండును. ఇది అన్యరూప దీపిక.

ఇందు మొదటిభాగపు బనినిమాత్రము వైకృతిదీపికయను పేరితో పూర్వము శబ్దరత్నాకరగ్రంథకర్తయగు బ. సీతారామాచార్యులవారు ప్రకటించిరిగాని అందువారు సుమారు 2 వేల పదములుమాత్రమే ఏరిరి. ఇపుడాయొక్క భాగమెసుమారు 5 వేలుపదాలేరఁబడినవి. మాతృభాషను అభివృద్ధిచేసి కొనఁగోరువారందటియింటను తప్పకయీప్రతియొకటి యుండఁదగ్గది.

రు 1-8-0 అద్భుతోత్తరరామాయణము.

సీతారాముల పూర్వజన్మవృత్తములు, నారదుఁడు వారికిచ్చిన శాపవివరములు, రామాయణకథ, దశముఖ సంహారానంతరమున సహస్రముఖ రావణుఁడున్నట్టు రాముఁడు తెలిసికొని వానిపైదండెత్తి వాఁడుతప్ప మిగిలిన అందరినిసంహరించియు, రాముఁడువానిచేత నేటుపడి మూర్ఛిల్లఁగా సీత ఆరావణుని జంపుట, రాముని బ్రహ్మబ్రతికింపఁగా లేచి

సీతను స్తుతించుట. అనువింతకథగల 7 ఆశ్వాసముల ప్రబంధము. చతుర్విధకవితాచాతుర్యముకలది. గర్భకవిత్వమున లోకములో సాటియేలేనిది. బహుపండితులు దీనినాదరించినది దీనిమొదట ముద్రింపఁబడియున్నది. దీని 3 వాశ్వాసము B. A. కు టెక్స్టయ్యెను.

రు 1 - 0 - 0 గురుభక్తి ప్రభావము.

దీపకుఁడను చిన్నవాఁడు మాతాపితృ గురుభక్తిచేతనే తరించిసిద్ధుఁడయినకథ. మనుష్యునకవసరమైన ధర్మములన్నియుఁ జక్కఁగాఁగలవు. విశ్వేశ్వర బిందుమాధవులతో దీపకుఁడు ముచ్చటించినదెంతయో ముచ్చటగానుండును. 6 ఆశ్వాసముల నిర్వచనప్రబంధము. కవితా చతురిమముంగలదు. కడుసులభశైలి. బాలురకును అర్థమగును.

రు 0 - 12 - 0 కృష్ణానదీ మాహాత్మ్యము.

నాల్గాశ్వాసముల నిర్వచనప్రబంధము పూర్వార్థమున కృష్ణయేర్పాటును దత్తీరస్థక్షేత్రమహిమాదులుండును గాని ఉత్తరార్థమునఁదత్సంబంధములైనవే 4 కథలువిపులముగాను ముద్దుగాను వ్రాయఁబడినందున ఖులాసాగా జదివికొదగిన గ్రంథమయినది. గర్భకవిత్వమునం దద్భుతోత్తరరామాయణమునకుసాటిరాఁదగినది. కృష్ణ సర్వోత్కృష్టయగుఁగాననిదిపావనమైనది.

రు 0 - 12 - 0 కురంగేశ్వర చరిత్రము.

మాయలేడియైన మారీచుని శ్రీరాముడు సంహరించి తద్దోషపరిహారమున్నకై కురంగేశ్వర ప్రతిష్ఠచేసెను. అట్టికోరంగిక్షేత్రమున జరిగిన యొకచక్కనికథయుంగలది. కవిత్వము చాలముద్దుగానుండును.

రు 0 - 12 - 0 చంద్రహాస నాటకము.

దిక్కులేక నిరుపేదయై యుండియు దండివాఁడొకఁడు తన్నుజంపింపగాచియున్ననుఆబారినిబడక దైవయోగమున వర్ధిల్లి చక్రవర్తియేయైన చంద్రహాసునికథ చాల మంచిదని భాషాంతరీకరణముకూడ నైనది. బహు నీతిబోధకము అమూలాగ్రముగకథయంతయుంగద్దు పదియంకములున్నను నాటకము చిన్నది. ఇంకెంతచిన్నదిగనైనఁ జేసికోవీలునున్నది. పద్యములు చాల సులభముగా నుండును.

రు 0 - 12 - 0 ద్రౌపదీ వస్త్రాపహరణము.

ఇది ప్రసిద్ధమయిన భారతకథా నాటకము. పద్యములేకాక కీర్తనలు సహాకలవు. చాల మనోహరముగనుండును రసవంతము.

రు 0 - 12 - 0 హిందూస్థానీ రామదాసచరిత్రము. (అపూర్వము)

(కడువింతగనుండు హిందూస్థానీ నాటకము) తెలుగులిపితోనుండి భాషరాని

పారును ధారాళముగాఁ జదువఁదగినట్టిగుణములు గలిగియున్నది. సంస్కృతపదము లెచ్చుగ నుండుటచేఁ జక్కఁగా నర్థమగును. భాష నేర్చుకోఁగోరువారికి సులభముగ నలవడును. వృత్తములు బైదులుటపాలును మనోరంజకములు. వచనమయినను తమాషానియమములుండ బట్టి యుల్లాసప్రదమగును. పూర్వమిది నాటకులు ప్రదర్శించినపుడు వందలకొలఁదిగ ధన మువచ్చెడిది. దీనిరసము అనుభవించినకొలఁదిని అభిరుచినిగలిగించుచుండును.

రు 0 _ 8 _ 0 ధార్మికోల్లాసిని.

60 వేల రూ. ఆస్తిని బహువిధధర్మములకు వినియోగపఱుపఁజెప్పిన తమ్మన పిచ్చయ్య అను ధార్మికుని మరణశాసనమును పద్యకావ్యముగ అతనిసచ్చరిత్రమునుగలది. చరిత్రలో దేశగ్రామపుర వర్ణనలు కడురమ్యములు. సమయోచిత ధర్మబోధచాలకొనియాడఁదగినది. తేలికశైలికలది. రెండుజాతకముల ఫలాలు తజ్జ్ఞులకు బహురుచ్యములు.

రు 0 _ 8 _ 0 అష్టావక్రగీతలు.

అష్టావక్రమహాముని జనకులవారి కుపదేశించిన కథాక్రమము ముందుండి పిమ్మట శ్లోకము గీతపద్యమువంతున గీతలతర్జుమాయునుండును.

రు 0 _ 8 _ 0 యాదవాద్రీశోపాఖ్యానము.

శ్రీరామానుజులవారు డిల్లీమీఁదికి దండెత్తిపోయి మేలుకోట నాథునిదోద్దేగా అపుడు బీబీనాంచారమ్మ పెండ్లియైనకథ. తేలికశైలి.

రు 0 _ 8 _ 0 ప్రసంగవచన హరిశ్చంద్ర నాటకము.

పాత్రోచితజాతీయములుకలది. బహురసవంతము, సుప్రసిద్ధము, ముద్దుగానుండు లాగున మరల ముద్రింపఁబడియున్నది.

రు 0 _ 6 _ 0 స్త్రీలమీటింగు నాటి హరికథ.

ఇది చాలలోకప్రసిద్ధిని బడసినది. తరుణానంద మొసఁగుటేకాక చిరానుకూల్యమును గల్గించును. స్త్రీస్వేచ్ఛతగదను నీతింజెప్పును.

రు 0 _ 6 _ 0 సోమేశ్వరీయము.

భక్తియు నీతియుం గలిగి వివిధ వృత్తములు చిత్రకవిత్వముం గలట్టి యొక చాటు ప్రబంధము.

రు 0 _ 6 _ 0 మాహేంద్రపురాణము.

మాసివాయనములనోముకథ 2 ఆశ్వాసముల ప్రబంధము చక్కనిశైలి.

రు 0 _ 6 _ 0 అద్భుతోత్తర రామాయణ తృతీయాశ్వాసము.

ఇది 1911 సం B. A. పరీక్షకు టెక్స్టుగ నిడఁదియబడెను. ప్రత్యేకోపాఖ్యానము

రు 0 _ 6 _ 0 వేమనయోగి చరిత్రము.

నడుమనడుమ కథాసందర్భపు పటములు వేయుచు తేటతెలుగున వ్రాయఁబడియున్న వచనకావ్యము. వింతకథ తేలికగనున్నది.

రు 0 - 5 - 0 700 యుక్తిలెక్కలుగల 'అంకజ్యోత్స్న' (బహుప్రసిద్ధమైనవి.)

రు 0 - 5 - 0 ప్రైమరీపరీక్ష లెక్కలపుస్తకము (48 ఎగ్జామినేషన్ పేపరున్నవి)

రు 0 - 3 - 0 అజ్ఞానధ్వంసిని (మాతాపిత్రాది వర్ణనదేవప్రార్థనయును గలపద్యకావ్యము. ఇదిబాలురు నిత్య పారాయణము చేయుదురేని వారిఁదయజ్ఞానము నుధ్వంసమేచేయును.)

రు 0 - 3 - 0 చెన్నపురిరాజధాని భూగోళము (జిల్లాలమాప్పునకు దర్మిలాది.)

రు 0 - 2 - 0 సౌఖ్యవిషయగుచ్ఛము (మున్నుప్రసిద్ధిఁజెందిన సంగ్రహాపు హైాజీను.)

రు 0 - 2 - 0 చిన్నతరగతుల లెక్కల పుస్తకము.

రు 0 - 2 - 0 అక్షరాభ్యాసను (అక్షరములు గుణింతములు అనాయాసముగాను వేగముగాను వ్రాపీలయినది.)

రు 0 - 2 - 0 ముక్తికాంతామణీ శతకము (గ్రంథకర్త దీనిని మాతృస్తవము జగన్మాతృస్తవమునుగాఁజెప్పియున్నాఁడు. కొన్నిపద్యములుద్వ్యర్థులు భక్తియు నీన్నితియుఁగలది లోకోక్తులుచాలఁగల 108 మత్తేభశార్దూలవిక్రీడిత వృత్తములును 20 సంస్కృతపార్థనా శ్లోకములుగలవు.

రు 0 - 2 - 0 సర్వమతభక్తానుకూల కీర్తనావళీ (బ్రహ్మసమాజము వారికిని మిగుల నుపయుక్తము) (ఎంతోచక్కని వింతమట్లుకలది.)

రు 0 - 1 - 0 కీర్తనలు, హారతులు, పాటలు (తటాలున పాడుకోఁగల పాటాంతరములు గలది.

రు 0 - 1 - 0 మనోహర సోమేశ్వరశతకము (108 పసందైన సీసపద్యములుగలది.)

రు 0 - 1 - 0 పూర్వకర్మ శతకము (రామాయణ భారతాది గ్రంథాంశములుగలది.) 108 చంపకోత్పలమాలలు.)

రు 0 - 1 - 0 జార్జిప్రభు పట్టాభిషేకము (వివిధవృత్తవిలసితము.)

ఇందేయొకటికాని యే కొన్నిటినైనం జేర్చికాని విరివిగనొకమారె కొనువారికి కమీషన్ విరివిగనీయఁబడును. అదిరకములను బట్టి భేదపడియుండుంగాన వ్రాసి తెలిసికోవగును.
